# మహానగరంలో

సమగ్ర జాతీయ తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక 173 | Vol : 1 Issue 173 | హనుమకొండ, గురువారం 18 ఏప్రిల్ 2024 Hanumakonda, Thursday 18 April 2024 | పేజీలు : 12 వెల రూ : 4-00 | Pages : 12 Price : 4-00




## వర్ధన్నపేటలో చెల్లని రూపాయి ఆరూరి..

# వరంగల్‌లో చెల్లుతుందా

- ఆరూరిని ప్రశ్నించిన వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య
- రెండున్నర లక్షల మెజారిటీతో వరంగల్ లోక్ సభ సభ్యురాలుగా ఎన్నికైత
- వరంగల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య ధీమా
- లోక్ సభ ఎన్నికల్లో తనకు పోటీ ఎవరు లేరని ఆమె ప్రగాఢ విశ్వాసం

**వరంగల్ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా తాను రెండున్నర లక్షల మెజారిటీతో గెలుపొందుతానని కాంగ్రెస్ వరంగల్ లోక్‌సభ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య ధీమా వ్యక్తం చేశారు. శ్రీరామనవమి సందర్భంగా ఆమె ఇంట్లో మహానగరంలో సమగ్ర జాతీయ దినపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె పలు అంశాలను ప్రస్తావించారు. సుమారు 20 నిమిషాల పాటు సాగిన ఈ ఇంటర్వ్యూలో డాక్టర్ కడియం కావ్య తన రాజకీయ ప్రవేశం గతంలో తాను చేసిన సామాజిక సేవ తన తండ్రి స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మచ్చలేని స్వచ్ఛమైన రాజకీయాలు, రాష్ట్రంలో అమలైన ఆరు గ్యారంటీలు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేసే ఐదు ప్రధాన అంశాలపై సుదీర్ఘంగా వివరించారు.**

**ఎంఎన్ న్యూస్, హన్మకొండ :**

**ప్రశ్న :**
వరంగల్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థిగా మీ రాజకీయ జీవితం ఒక జాతీయ పార్టీతో ప్రారంభం కావడం పట్ల మీ అభిప్రాయం ఏమిటి?

**జ :**
తన రాజకీయ జీవితం సుమారు 135 సంవత్సరాల పైచిలుకు సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీలో నుంచి ప్రారంభం కావడం తనకు సంతోషంగా ఉంది. అయితే ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ, ఎఐసిసి జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ, టిజిపిసిసి అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమపై విశ్వాసంతో వరంగల్ లోక్‌సభ స్థానం అభ్యర్థిగా ప్రకటించడం తన అదృష్టంగా భావిస్తున్నా.

**ప్రశ్న :**
వరంగల్ లోక్‌సభ స్థానం నుంచి మీ ప్రత్యర్థి ఎవరైనా



భావిస్తున్నారు?

**జ :**
వరంగల్ లోక్‌సభ స్థానం నుంచి తనకి ఏవి రాజకీయ పార్టీ నుంచి ప్రత్యర్థి లేరని తనను ఢీకొట్టే అభ్యర్థులు పోటీలో లేరు.

మిగతా 8వ పేజీలో..

## మహానగరంలో సంపాదకీయం

బుధవారం - 17 - ఏప్రిల్ - 2024

### న్యాయ వ్యవస్థ ప్రజాస్వామ్యానికి పునాది



- ఎడిటర్
ఎర్రం శివ శంకర్
9949522119

భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి శాసన వ్యవస్థ, కార్యనిర్వాహణ వ్యవస్థ, న్యాయ వ్యవస్థ అనేవి మూడు స్తంభాలు. వీటిలో న్యాయ వ్యవస్థ ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది రాయి వంటిది. న్యాయవ్యవస్థ భారత రాజ్యాంగానికి సంరక్షకుడిలా, భారత ప్రజలకు జవాబుదారీగా, భారత ప్రజాస్వామ్యానికి కాపలదారుల వ్యవహరిస్తుంది. ఇందులో అత్యున్నత స్థానం సుప్రీంకోర్టు. ఇది కార్యనిర్వాహక, శాసన వ్యవస్థల ఇతర సమూహాల ఒత్తిళ్లకు లోను కాకుండా తన తీర్పులను వెలువరిస్తూ తన స్వయం ప్రతిప్రత్తిని కాపాడుకుంటూ ఉంటుంది. అయితే, ఇటీవల సుప్రీంకోర్టు వెలువరించిన వరుస తీర్పులు భారత ప్రజాస్వామ్యం గొప్పతనాన్ని ప్రపంచంలో నలు దిశల చాటేలా చేశాయి. ఇలాంటి తీర్పులు భారత ప్రజాస్వామ్యం బలోపేతానికి తోడ్పడతాయనడంలో ఎటువంటి సందేహం లేదు. చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో అక్కడి ఎన్నికల అధికారి, సభ్యుల సంఖ్య బలం ఉన్న కూటమికి కాకుండా సంఖ్యా బలం లేని పార్టీ సభ్యునికి వక్రమార్గంలో మేయర్ పీఠాన్ని కట్టబెట్టడాన్ని సుప్రీంకోర్టు తన తీర్పులో ఖండించింది. ప్రజాస్వామ్యాన్ని ఇలా ఖూనీ చేయడానికి మేము అనుమతించమని, ఈ దేశంలో గొప్ప స్థిరీకరణ శక్తి ప్రజాస్వామ్యపు స్వచ్ఛత మాత్రమే అని చెప్పింది. రాజకీయ పార్టీల ఎన్నికల నిధుల సేకరణకు 2017-18 బడ్జెట్‌లో కేంద్రం ఎలక్టోరల్ బాండ్ పథకాన్ని ప్రవేశపెట్టింది. వీటిని దేశంలోని కంపెనీలు, వ్యక్తులు కొనుగోలు చేసి రాజకీయ పార్టీలకు నిధులు సమకూరుస్తాయి. అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ అనే సంస్థ ఎలక్టోరల్ బాండ్స్ పథకం రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టుకు వెళ్ళింది. ఈ ఎలక్టోరల్ బాండ్లు కార్పొరేట్ సంస్థలకు, ప్రభుత్వాలకు మధ్య క్విడ్ ప్రోకో సంబంధాన్ని పెంపొందిస్తుందని, ఇది పౌరుల భావ ప్రకటన స్వేచ్ఛకు వ్యతిరేకమని, ఇది దేశంలో ఆశ్రిత పెట్టుబడిదారీ విధానానికి తోడ్పాటు అందిస్తుంది కావున ఈ పథకం రాజ్యాంగ విరుద్ధమని 15 ఫిబ్రవరి 2024న ఎలక్ట్రోల్ బాండ్లను పథకాన్ని సుప్రీంకోర్టు కొట్టివేసింది. దుండగులు ఆమె మూడేళ్ల పాపతో పాటు ఇంట్లో వారందరినీ దారుణ హత్య చేశారు. ఈ కేసులో నేరం రుజువు కావడంతో మొత్తం 11 మంది దోషులకు కోర్టు యావజీవ కారాగార శిక్ష విధించింది. ఈ విధంగా ఇటీవల సుప్రీంకోర్టు వెలవరిస్తున్న నిష్పక్షపాతమైన తీర్పులతో దేశ ప్రజలకు ప్రజాస్వామ్య వాదులకు భారత న్యాయ వ్యవస్థ మీద ఆశలు చిగురిస్తున్నాయి. దేశ అత్యున్నత న్యాయస్థానం మీద నమ్మకాన్ని, గౌరవాన్ని పెంపొందిస్తున్నాయి. అత్యున్నత న్యాయస్థానం అత్యున్నత తీర్పులతో భారత ప్రజాస్వామ్యం మరింత ప్రతిష్టమవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

## 180 సీట్లకు మించి రావు!



**షహరాన్‌పూర్:**
లోక్‌సభ ఎన్నికల వేళ ఈవీఎంల ట్యాంపరింగ్ అంశాన్ని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా ప్రస్తావించారు. ఈవీఎంల ట్యాంపరింగ్ లేకుండా దేశంగా స్వేచ్ఛగా, సజావుగా ఎన్నికలు జరిగితే బీజేపీకి 180కి మించి సీట్లు రావని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని షహరాన్‌పూర్‌లో బుధవారం జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రియాంక మాట్లాడుతూ, ఏ ఆధారంతో 400కు పైగా సీట్లు గెలుస్తామని బీజేపీ చెబుతోందని ప్రశ్నించారు.

## సీఎం సభా స్థలం పరిశీలన



**ఎంఎన్ న్యూస్, హన్మకొండ ప్రతినిధి :**
ఈ నెల 24న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హనుమకొండ జిల్లా పర్యటన నేపద్యంలో పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి మడికొండలో ఈనాడు కార్యాలయం ఎదురుగా ఉన్న గ్రౌండ్ ) బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరు

## విజయనగర్ కాలనీలో..

# అంబరాన్ని అంటిన సంబరాలు



- సీతారాముల కళ్యాణ మహొత్సవంలో పాల్గొన్న ప్రముఖులు

**ఎంఎన్ న్యూస్, డైనమిక్ బ్యూరో :**
గ్రేటర్ వరంగల్ పరిధిలోని 53వ డివిజన్‌లో గల విజయనగర్ కాలనీలో సీతారాముల కళ్యాణం అంగ రంగ వైభవంగా కాలనీ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. శ్రీరామనవమి సందర్భంగా ప్రతి సంవత్సరం విజయగణపతి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాములోరి కళ్యాణం, శ్రీసీతారామ చంద్రస్వామి వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఉదయం 5 గంటల నుంచి ప్రారంభమైన ముత్యాల తలంబ్రాల ఏర్పాటుతో కాలనీలోని మహిళలు కళ్యాణ ప్రాంతానికి చేరుకుని వివాహ కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం సీతారాముల వివాహ ఘట్టంలోని ఎదుర్కోలు, జీలకర్ర బెల్లం, అనంతరం పాణిగ్రహణం, తలంబ్రాలు వేదమూర్తులైన బ్రాహ్మణోత్తములతో అందంగా అలంకరించిన

మిగతా 8వ పేజీలో..

## బిడ్డా..

# నోరు జాగ్రత్త

- కేసీఆర్‌కు కోమటిరెడ్డి హెచ్చరిక



**ఎంఎన్ న్యూస్, హైదరాబాద్ :**
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ఏడాది కూడా అధికారంలో ఉండదని, లోక్‌సభ ఎన్నికల తరువాత సీఎం రేవంత్‌రెడ్డి బిజెపిలో చేరుతారని కేసీఆర్ మెదక్, జహీరాబాద్ ప్రజాదీవెన సభలో చేసిన వ్యాఖ్యలకు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కొనాలని చూస్తున్నారని, తాము తలచుకుంటే హైదరాబాద్‌లో ఒక్క ఎమ్మెల్యే కూడా ఉండరని, ఇప్పటికే 30మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. తాము తలచుకుంటే బీఆర్ఎస్ పార్టీలో 9మంది ఎమ్మెల్యేల కంటే ఎక్కువ ఉండరని ఆయన హెచ్చరించారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 12నుంచి 13 సీట్లు వస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రానున్న మూడునెలల్లో బీఆర్ఎస్ దుకాణం బంద్ అవుతుందని అన్నారు. కవిత జైలుకు పోయిన కేసీఆర్‌కు సిగ్గు రాలేదని కోమటిరెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ఢిల్లీ మద్యం కేసులో కవితకు మరో రెండుసంవత్సరాలదాకా బెయిల్ రాదని, జైలులో ఉన్న బిడ్డ ముఖం చూడటానికి కేసీఆర్ ముఖం లేదని, తన కుమారుడు కేటీఆర్‌ను పంపి ఆరా తీస్తున్నారని అన్నారు. కాళేశ్వరం, యాద్రాద్రి కట్టడాల్లో కేసీఆర్ కోట్ల రూపాయలు సంపాదించుకున్నారని ఆయన విమర్శించారు. కేసీఆర్ కొడుకు కాకపోతే కేటీఆర్‌ను పట్టించుకునేది ఎవరని కోమటిరెడ్డి అన్నారు. అవినీతి కేసీఆర్ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికే బీఆర్ఎస్ ఖాళీ అవుతుందని ఆయన కేసీఆర్‌కు సోయి లేదన్నారు.

## ఫేక్ ఐడీలతో... పెరుగుతున్న కేసులు..

7లో..

## సీఐ అవమానించడంతో
# ఉద్యోగానికి రాజీనామా

**సివిల్స్ 780వ ర్యాంక్**

**నాల్గోవ ప్రయత్నంలో కానిస్టేబుల్ ఉదయ్ కృష్ణారెడ్డి విజయగాథ**

**ఎంఎన్ న్యూస్, హైదరాబాద్ :**
'నా తప్పు లేకున్నా వ్యక్తిగత కక్షతో అరవైమంది పోలీసుల ముందు సీఐ నన్ను అవమానించాడు. దీంతో ఆ రోజే కానిస్టేబుల్ ఉద్యోగానికి రాజీనామాచేశా. ఐఎఎస్ సాధించాలని కసితో దీక్ష తీసుకున్నా. ఆ ఏడాది నుంచే సన్నద్ధత ప్రారంభించా. నాలుగో ప్రయత్నంలో 780వ ర్యాంక్ సాధించా' అని ఏపీలోని ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన ఉదయ్ కృష్ణారెడ్డి తెలిపారు. తన చిన్నప్పుడే తల్లిదండ్రులు చనిపోయా రని, నానమ్మ రమణమ్మ పెంపకంలో పెరిగానని వివరించారు. కష్టపడి చదివి కానిస్టేబుల్ కొలువు సాధించానని, 2013-18 మధ్య గూడ్లూరులో కానిస్టేబుల్‌గా పనిచేశానని చెప్పారు. ఆ సమయంలో సీఐ చేసిన అవమానమే సివిల్స్ సాధించేందుకు దోహదపడిందన్నారు. ఐఆర్ఎస్ వస్తుందని, ఆ జాబ్‌లో చేరి ఐఏఎస్ సాధించేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు. తనకు జంతువులంటే ఎంతో ప్రేమ అని..వాటి కోసం దేశవ్యాప్తంగా 109 సర్వీసులు ప్రారంభించేలా ప్రయత్నం చేస్తానని పేర్కొన్నారు.

## రాముల వారి కళ్యాణోత్సవం రమణీయం



**ఎంఎన్ న్యూస్, మహబూబాబాద్ :**
మహబూబాబాద్ పట్టణంలోని ఇల్లందు రోడ్డు సమీపంలో గల 17వ వార్డు లో ఉన్న కాలనీలు రామన్నపేట జగ్జీవన్ రామ్ కాలనీల నుండి శ్రీరామనవమి పండుగ సందర్భంగా రాములవారి కల్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది వేద పండితులు మంత్రోచ్చారణ నడుమ కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది శ్రీరాములవారి కళ్యాణ మహోత్సవానికి స్థానిక 17వ వార్డు కౌన్సిలర్ యాళ్ల పుష్పలత రెడ్డి టిఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షుడు యాళ్ల మురళీధర్ రెడ్డి కొంపెల్లి నగేష్ యాదవ్ నర్సింగం పున్ని ప్రసాద్ యాదవ్ డ్రైవర్ వసంత్ నాయక్ ఆటో బాలు నాయక్‌తో పాటుగా రామన్నపేట జగ్జీవన్ రామ్ కాలనీ నుండి కొత్తపల్లి కిషోర్ కుమార్ చాగంటి రవి కందిపాటి నాగరాజు సూరారపు సురేష్, వైయస్సార్ (యాళ్ల సత్తిరెడ్డి) కాలనీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు



**ఎంఎన్ న్యూస్, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:**
శ్రీరామనవమి ఉత్సవాల్లో కొత్తగూడెం శాసనసభ్యులు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు. ఐక్యంగా ఉత్సవాలు జరుపుకొని మతసామరస్యాన్ని చాటుదాయి ఎమ్మెల్యే కూనంనేని. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించుకుకొని వాటిని భావితరాలను అందించేందుకు ప్రతీఏటా జరుపుకునే పండుగలు, ఉత్సవాలు ఎంతగానో దోహదపడతాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. శ్రీరామ నవమ పర్వదినం సందర్భంగా బుధవారం పాల్వంచ పట్టణ పరిధిలోని భజన మందిరం గ్రౌండ్, బొల్లోరిగూడెం, కాంట్రాక్టర్స్ కాలనీ, రాహుల్ గాంధీ నగర్, జయమ్మ కాలనీ, సీతారామపట్నం తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన రాముడు కల్యాణ వేడుకల్లో పాల్గొని భక్తులకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాస్వామ్య, లౌకిక భారత దేశంలో ఒకరినొకరు గౌరవించుకుంటూ తద్వారా దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. కులాల, మతాల మధ్య చిచ్చుపెట్టే శక్తులు, సంస్థల పట్ల ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీశంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, అన్నారపు వెంకటేశ్వర్లు, ముత్యాల కిరణ్ కుమార్, రాకేష్, మన్యం వెంకన్న, పాషా, జకరయ్య, రామకృష్ణ, హరీష్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితోనే సివిల్స్‌లో రాణించా

**ఎంఎన్ న్యూస్, రఘునాథపల్లి:**
అంబేద్కర్ స్ఫూర్తితో ఆల్ ఇండియా సివిల్స్ లో సత్తా చాటానని విద్య ఎవరి సొత్తు కాదని దాన్ని ఎవరు గుంజుకోలేరని కష్టపడితే ఫలితం సాధించాల్సిన నమ్మకంతోనే సివిల్స్ మార్గాన్ని ఎంచుకున్నానని ఆల్ ఇండియా సివిల్ ర్యాంకర్ కొయ్యడ ప్రణయ్ కుమార్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో బంధువులు, స్నేహితులు విజయోత్సవాలను నిర్వహించారు. ఈసందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వారు మాట్లాడుతూ చిన్నప్ప నుండి పట్టుదలతో చదివి ఉన్నత స్థానం నిలవాలని తమ తల్లిదండ్రుల కోరిక అని వారి కోరిక ప్రకారమే రెండో ప్రయత్నంలో ఐఏఎస్ సాధించాలని దీనికి బంధువులు, స్నేహితులు, తల్లిదండ్రులు సహకరించారని దీంతో తన కల నెరవేరిందని పూర్తిస్థాయిలో పేద ప్రజలకు సేవ చేయాలే ఉద్దేశంతోనే సివిల్స్ ఎంచుకున్నారని వారు తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడితే ఫలితం ఉంటుందని ఈసందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీల ఫోరం జనగామ జిల్లా అధ్యక్షులు,, స్థానిక జడ్పీటీసీ బొల్లం అజయ్, ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, స్థానిక ఎంపీటీసీ పెర్నె ఉషా రవి, తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల మార్కెట్‌గా భారత్!



(ఫైల్)

బ్రెజిల్ నుంచి విశాఖ రేవుకు భారీ మొత్తంలో ఒక కంటెయినర్‌లో వచ్చిన మాదక ద్రవ్యాల గురించి ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు పెద్ద చర్చ జరుగుతోంది. 'సంధ్య ఆక్వా కంపెనీ' చిరునామాతో వచ్చిన వాటి మార్కెట్ విలువ యాభై వేల కోట్ల నుంచి లక్ష కోట్ల రూపాయల వరకు ఉంటుందని చెబుతున్నారు. ఆక్వా మేత తయారీకి అవసరమైన పొడి ఈస్టు పులియపెట్టేందుకు అవసరమైన శిలీంధ్రము)ను తెప్పించామే తప్ప దానిలో మాదక ద్రవ్యాల గురించి తమకు తెలియదని సదరు కంపెనీ చెబుతోంది. దీని వెనుక తెలుగుదేశం, వైసిపి, బిజెపి నేతలు కంపెనీ యజమానులతో సంబంధాల గురించి పరస్పరం ఆరోపణలు చేసుకున్నారు. బ్రెజిల్ ఎన్నికల్లో లూలా గెలిచినపుడు వైసిపి పక్ష నేతగా అభినందనలు పంపానే తప్ప వేరే సంబంధాలేవీ లేవని విజయసాయి రెడ్డి ప్రకటించుకున్నారు. సాక్షి పత్రిక వెలువరించిన కథనం తన ప్రతిష్టకు భంగం కలిగించినందున రూ.20 కోట్లకు దావా వేస్తున్నట్లు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ప్రకటించారు. వివరాలు పూర్తిగా తెలియక ముందే చంద్రబాబు, లోకేష్ ముందుగానే స్పందించారంటే వారికి ముందే తెలుసు అన్నట్లుగా వైసిపి నేత సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. విశాఖ రేవులో రాష్ట్ర అధికారులు సిబిఐకి సహకరించలేదనే విమర్శలు వచ్చాయి. వైసిపి నేత అభినందనలు తెలిపారంటే మాదక ద్రవ్యాలతో లూలాకూ సంబంధం ఉండవచ్చనే అనుమానాలు కలిగే విధంగా కొన్ని పత్రికల్లో రాతలు ఉన్నాయి.

ప్రపంచాన్ని వేధిస్తున్న ప్రధాన సమస్యల్లో మాదక ద్రవ్యాల తయారీ, సరఫరా ఒకటి. లాటిన్ అమెరికాలో ముఠాలు అక్కడి ప్రభుత్వాల కూల్చివేతకు, ప్రజాస్వామ్యానికే ముప్పుగా ఈ ముఠాలు పరిణమించాయి. మన దేశ భద్రతకూ ప్రమాదం వస్తున్నదని అనేక మంది హెచ్చరిస్తున్నారు. గతంలో మన దేశం మాదకద్రవ్యాల సరఫరా మార్పిడి కేంద్రంగా ఉండగా ఇప్పుడు ఒక పెద్ద మార్కెట్‌గా కూడా రూపొందినట్లు చెబుతున్నారు. ఈ కారణంగానే ఇటీవలి సంవత్సరాలలో భారీ మొత్తాలలో పట్టుబడుతున్నాయి. గత ఏడాది పాకిస్తాన్ నుంచి వచ్చిన రూ.25 వేల కోట్ల విలువగల మాదక ద్రవ్యాలను మన అధికారులు పట్టుకున్నారు. అంతకు ముందు గుజరాత్‌లోని ముంద్రా రేవుకు వచ్చిన రూ.21 వేల కోట్ల విలువగల మూడు వేల కిలోల మాదక ద్రవ్యాలను పట్టుకున్న అంశం తెలిసిందే. రవాణా జరుగుతున్న వాటిలో పట్టుకుంటున్న మొత్తాలు స్వల్పమే అన్న సంగతి తెలిసిందే. గతేడాది 650 బిలియన్ డాలర్ల విలువ గల లావాదేవీలు జరిగినట్లు అంచనా. చట్ట విరుద్ధమైన ప్రపంచ ఆర్థిక కార్యకలాపాల్లో 30 శాతమని అంచనా. మాదకద్రవ్యాల ముఠాలు మన దేశంపై కేంద్రీకరిస్తున్నట్లు పట్టుబడుతున్న ఉదంతాలు వెల్లడిస్తున్నాయి. లాటిన్ అమెరికా దేశాల సంఘటిత ముఠాలు ఆసియా, అందులోనూ మన దేశం మీద కేంద్రీకరించటానికి కారణం నడమంత్రపు సిరి వచ్చిన కుటుంబాలు, వారి సంపదలు పెరగటంతో పాటు మాదక ద్రవ్యాల వాడకం కూడా పెరుగుతున్నది. అమెరికా, ఇతర ధనిక దేశాలలో వీటి వినియోగం గరిష్ట స్థాయికి చేరి మార్కెట్ పెరగకపోవటం, సింథటిక్ డ్రగ్స్‌కు ప్రాధాన్యత ఇవ్వటం వంటి కారణాలతో కొత్త మార్కెట్ల వేటలో మనదేశం మీద కేంద్రీకరించారు. కొకెయిన్ తయారీకి అవసరమైన కోకా ఉత్పత్తి, దిగుబడి ఇటీవలి కాలంలో లాటిన్ అమెరికాలో విపరీతంగా పెరిగింది. కొత్త ప్రాంతాలు, దేశాలకు అది విస్తరించింది. మార్కెట్‌లో పోటీ, సరఫరాకు కొత్త మార్గాలను వెతుకుతున్నారు.

మాదక ద్రవ్యాల మాఫియా కుట్రలకు బలైన వారిలో ప్రస్తుత బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డిసిల్వా ఒకరు. లాటిన్ అమెరికాలో అనేక మంది రాజకీయ నేతల్ను, మాఫియా డాన్లకు పెద్ద తేడా కనపడదు. అనేక దేశాల్లో వీరు ప్రజాస్వామిక, వామపక్ష నేతల సారధ్యంలో ఏర్పడిన ప్రభుత్వాలను కూల్చివేయటం, అనేక మంది నేతల అపహరణ, హత్యల్లో భాగస్వాములు. బ్రెజిల్, మెక్సికో మాదక ద్రవ్య మాఫియాలకు పెట్టింది పేరు. వారు మిలిటరీతో సహా అన్ని రంగాలలో ప్రవేశించారు. అనేక దేశాల పాలకులను తెర వెనుక ఉండి నడిపించేది వారే. వామపక్ష ఉద్యమాలను అడ్డుకొనేందుకు అమెరికా ఇలాంటి శక్తులకు పూర్తి మద్దతు, అవసరమైన మారణాయుధాలను అందిస్తోంది. వారిని ప్రజాస్వామిక పరిరక్షకులుగా చిత్రిస్తోంది. బ్రెజిల్‌లో ఇలాంటి ముఠాలను అడ్డుకొనేందుకు, రవాణా నిరోధానికి లూలా ప్రభుత్వం త్రివిధ దళాల నుంచి వేలాది మిలిటరీ, ఇతర భద్రతా సిబ్బందిని రేవులు, విమానాశ్రయాల్లో నియమించాల్సి వచ్చిందంటే సమస్య తీవ్రతను అర్ధం చేసుకోవచ్చు. 2023 నవంబరులో ప్రారంభించిన వేట ఈ ఏడాది మే నెల వరకు జరుగుతుందని లూలా ప్రకటించారు. దీన్ని అడ్డుకొనేందుకు మాఫియా గ్యాంగులు అనేక బస్సులు, ఒక రైలును దగ్ధం చేశాయి. అనేక నగరాల్లో ఈ శక్తుల ఆధీనంలో ఉన్న ప్రాంతాల్లో ప్రభుత్వ యంత్రాంగం పనిచేయలేని స్థితి ఉంది. ఒక వైపు ఈ ముఠాలతో చేతులు కలిపిన రాజకీయ ప్రత్యర్థులు, మరోవైపు ఈ గ్యాంగ్‌లను ఎదుర్కొనేందుకు లూలా పని చేయాల్సి వస్తోంది. ఈ అణచివేత కారణంగానే బ్రెజిల్ నుంచి విశాఖకు డ్రగ్స్ తరలించి ఉండవచ్చు.

కరోనా మహమ్మారి తగ్గుముఖం పట్టిన తరువాత మాదక ద్రవ్యాల రవాణా విపరీతంగా పెరిగింది. ముఖ్యంగా కొకెయిన్ పెద్ద ఎత్తున సరఫరా అవుతోంది. ఒక టన్ను ఆకు బలీవియా వంటి చోట్ల వెయ్యి డాలర్లకు దొరికితే ఐరోపా రేవుల్లో 35 వేల డాలర్లు పలుకుతోంది. అది వినియోగదారుల దగ్గరకు వచ్చేసరికి మరికొన్ని రెట్లు అవుతుంది. కోకా ఆకుల ఉత్పత్తి ప్రపంచ కేంద్రంగా లాటిన్ అమెరికా ఉంది. మిగతా వాటి ఉత్పత్తి కూడా ఎక్కువే. గతంలో కరీబియన్ ప్రాంతం నుంచి రవాణా జరిగితే ఇప్పుడు బ్రెజిల్ నుంచి ఎక్కువగా ఉంది. వంద సంవత్సరాల క్రితమే వీటిపై నిషేధం పెట్టినప్పటికీ పెరుగుతోంది తప్ప తగ్గటం లేదు. డ్రగ్స్ ముఠాలతో పాటు వారికి అవసరమైన ఆయుధాలను అందచేసే పరిశ్రమలు కూడా పెద్ద ఎత్తున లబ్ది పొందుతున్నాయి. ప్రస్తుతం మాదక ద్రవ్యాల ఉత్పత్తి, రవాణా, సరఫరా అన్నీ వికేంద్రీకరణ కావటంతో ఎక్కడైనా పట్టుబడిన వారు తప్పితే మిగతా నేరగాళ్లు తప్పించుకుంటున్నారు. బ్రెజిల్ అధ్యక్షుడిగా పని చేసిన పచ్చి మితవాది జైర్ బోల్సనారో మాదక ద్రవ్యాల మాఫియాల సంబంధాలు జగమెరిగిన సత్యం. బోల్సనారో మీదే ప్రస్తుత వామపక్ష అధ్యక్షుడు లూలా గెలిచాడు. బోల్సనారో ఏలుబడిలో రియో నగర శివార్లలో మాఫియా ముఠాలు పదిహేడు లక్షల మంది నివసించే బ్రిటన్‌లోని బర్మింగ్‌హామ్ నగరమంతటి ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తెచ్చుకున్నట్లు విశ్లేషకులు వెల్లడించారు. అక్కడ వారే సర్వస్వం. ఇలాంటి వారు ప్రజాస్వామ్యానికి ముప్పు అని వేరే చెప్పనవసరం లేదు. ఇలాంటి గ్యాంగులు వున్నందునే నేరాలు అదుపులో వుంటున్నట్లు గతంలో బోల్సనారో బహిరంగంగా ప్రశంసలు కురిపించాడు. తుపాకులపై ఉన్న ఆంక్షలు తొలగించి వాటిని సులభంగా కొనుగోలు చేసేందుకు అవకాశం కల్పించాడు.

మూడు దశాబ్దాల క్రితం 1993లో బ్రెజిల్ సావోపాలో నగర జైల్లో నేరగాళ్ల మధ్య కొట్లాట జరిగింది. కారణం ఏమిటంటే ఫస్ట్ కాపిటల్ కమాండ్ అనే కొత్త మాఫియా ఏర్పడటమే. ఇప్పుడది లాటిన్ అమెరికాలో, ప్రపంచంలో అతి పెద్ద ముఠాగా ఎదిగింది. దానిలో నలభైవేల మంది జీవిత కాల సభ్యులు, మరో అరవై వేల మంది దానితో సంబంధాలు కలిగి ఉన్నారు. వారు వివిధ దేశాల్లో విస్తరించారు. పోర్చుగల్ రాజధాని లిస్బన్ నగరంలోని జైళ్లలో ఈ ముఠాకు చెందిన వెయ్యి మంది ఉన్నారని అక్కడి అధికారులే గతేడాది వెల్లడించారు. ఈ ముఠా నైజీరియాలో కూడా పెద్ద ఎత్తున విస్తరించింది. మన దేశంలో అనేక మంది నైజీరియన్లు మాదకద్రవ్యాలతో పట్టుబడుతున్న సంగతి తెలిసిందే. కొందరు చెబుతున్నదాన్ని బట్టి ఒక నైజీరియన్ మన దేశంలో డ్రగ్ మాఫియాను అదుపు చేస్తున్నట్లు వార్తలు. ప్రపంచంలో చీమ చిటుక్కుమన్నా పసిగట్టే శక్తి అమెరికా సిఐఏ, ఎఫ్‌బిఐలకు ఉందని చెబుతారు. పక్కనే ఉన్న మెక్సికో నుంచి వస్తున్న మాదకద్రవ్యాలను ఎందుకు అరికట్టలేకపోతోందన్నది ప్రశ్న. నిజానికి చేతగాక కాదు. ఆ ముఠాలతో అమెరికాలో ఉన్నవారికి ఉన్న లావాదేవీలే కారణం. అక్రమంగా ప్రవేశించేవారితో అమెరికాలోని పరిశ్రమలు, వ్యవసాయ క్షేత్రాలలో చౌకగా పనిచేయించు కుంటారు. మాదక ద్రవ్యాలను తెప్పించుకుంటారు. అమెరికా-మెక్సికో సరిహద్దులో డ్రగ్ మాఫియాదే రాజ్యం. వారికి తెలియకుండా అక్రమంగా ప్రవేశించేవారు ఉండరు. అక్కడి నుంచి మాదకద్రవ్యాల సరఫరా జరుగుతుంది. ఫెంటానిల్ అనే మత్తు పదార్థం ఒక బిళ్ల తయారీకి పది సెంట్లు ఖర్చు అవుతుంది. దాన్ని ఔషధం పేరుతో నకిలీ మందుల చీటీలను సృష్టించి కొనుగోలు చేసి పది నుంచి 30 డాలర్ల వంతున అమ్ముతారు. పది కిలోల ఫెంటానిల్ 50 వేల డాలర్లకు దొరికితే దాన్ని రెండు కోట్ల డాలర్లకు విక్రయిస్తారు. అమెరికాలో దీన్ని వాడి 2022లో లక్ష తొమ్మిది వేల మంది మరణించినట్లు నమోదైంది.

మాదక ద్రవ్యాల అక్రమ రవాణా ఎప్పటి నుంచో ఉన్నప్పటికీ దాన్ని ఆసరా చేసుకొని ఇష్టంలేని ప్రభుత్వాలను కూల్చేందుకు, ప్రజా ఉద్యమాలను దెబ్బ తీసేందుకు ముఠాలను అనేక దేశాల్లో అమెరికా ప్రోత్సహించింది. చివరికి అవి ఏకు మేకైనట్లుగా సంఘటిత ముఠాలుగా ఏర్పడి దేశాలనే శాసించే స్థితికి చేరాయి. తమలో తాము ఘర్షణ పడకుండా ఎవరి ప్రాంతంలో వారు దందా చేసుకొనేందుకు స్వతంత్ర (కార్టెల్స్) సంస్థలను ఏర్పాటు చేసుకొనే స్థాయికి ఎదిగాయి. అమెరికాలో తొలిసారి 1968లో అధ్యక్షుడిగా గెలిచిన రిచర్డ్ నిక్సన్ విధిలేని పరిస్థితిలో మాదక ద్రవ్యాలు పౌరుల తొలి శత్రువు అని ప్రకటించాడు. అప్పటికే హెరాయిన్, మార్జువానా అమెరికాలో విపరీతంగా పెరిగి, కొకెయిన్ రంగంలోకి వచ్చింది. మార్కెట్ ఎంతో లాభసాటిగా ఉండటంతో కార్టెల్స్‌కు శ్రీకారం చుట్టారు. ఇవి ఎంతగా ఎదిగాయంటే కరీబియన్ ప్రాంతంలో కొన్ని దీవులను కొనుగోలు చేసి అక్కడ ఆధునిక ప్రయోగశాలలను ఏర్పాటు చేసి సరకు రవాణాకు విమానాలను కూడ కొనుగోలు చేశాయి. అలాంటి సంస్థలలో విభేదాలు తలెత్తి మార్కెట్ ఆక్రమణకు కొత్త సంస్థలను ఉనికిలోకి తెచ్చారు. ప్రత్యర్థులను అంతం చేసేందుకు సాయుధ ముఠాలనూ రంగంలోకి తెచ్చారు. మాదక ద్రవ్యాల వ్యాపారం లాభసాటిగా ఉండటంతో ఉగ్రవాద సంస్థలు ఆ వైపు మళ్లాయి. అందువలన అవి చేసే కార్యకలాపాలను నార్కో టెర్రరిజం అని పిలుస్తున్నారు. ఆఫ్ఘనిస్తాన్ పాలకుల కోరిక మేరకు జోక్యం చేసుకున్న సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా అక్కడ తాలిబాన్లను ప్రోత్సహించిన అమెరికా వారి చేత మాదక ద్రవ్యాలను కూడా ప్రోత్సహించింది. తరువాత వారే అమెరికాకు వ్యతిరేకంగా మారిన సంగతి తెలిసిందే..

**డెస్క్, సేకరణ**

# వాహన తనిఖీల్లో ఎండు గంజాయి పట్టివేత




**ఎంఎన్ న్యూస్, హసన్‌పర్తి :**
కాజీపేట ఏసీపీ తిరుమల ఆదేశాలనుసారం బుధవారం హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముచ్చర్ల గ్రామ శివారులో జరిగినటువంటి వాహనాల తనిఖీలు భాగంగా ఒక అనుమానాస్పద ఆటోలో సంచరిస్తున్నటువంటి ముగ్గురు వ్యక్తులు ఆటో ఆపకుండా తప్పించుకునే క్రమంలో వారు పారిపోతుండగా వారిని పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. వారిని విచారించగా వారి వద్ద ఒక కేజీ ఎండు గంజాయి దొరికింది. అలాగే ఈరోజు సాయంకాలం హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో జే.సురేష్ సీఐ ఆధ్వర్యంలో హసనపర్తి పెద్దచెరువు కట్ట వద్ద తనిఖీ చేస్తుండగా స్కూటీపై ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనబడగా వారిని ఆపుచుండగా వారు బండి ఆపకుండా తప్పించుకునే ప్రయత్నం చేశారు. దీంతో పోలీసులు వారిని వెంబడించి పట్టుకొని వారి స్కూటీని తనిఖీ చేయగా ఒక కేజీ ఎండు గంజాయి దొరికింది. వెంటనే పంచులను ఎండు గంజాయిని స్వాధీనపర్చుకోవడం జరిగింది. నిందితుల వివరాలు.. ఎండీ సైలని బాబా, తండ్రి చాంద్ పాషా, వయసు 22 సంవత్సరాలు కులం ముస్లిం వృత్తి విద్యార్థి ఆర్. పెద్దమ్మ గడ్డ, ఎండీ తండ్రి ఇఫ్రాన్ వయసు 23 సంవత్సరాలు కులము ముస్లిం ప్రైవేట్ ఉద్యోగి కొత్తూరు జెండా హనుమకొండ, బొజ్జ పూర్ణచందర్ తండ్రి నాగరాజు వయసు 26 సంవత్సరాలు కులము వైశ్య, వృత్తి సీసీటీవీ వర్కర్స్ పోచమ్మ కుంట హనుమకొండ, బొమ్మకండి సాయి చరణ్ తండ్రి రజనీకాంత్ వయసు 23 సంవత్సరాలు కులం ముదిరాజ్, వృత్తి విద్యార్థి గాంధీనగర్ హసన్‌పర్తి హనుమకొండ జిల్లా, గొట్టే సుమంత్ తండ్రి రాజ్ కుమార్ వయసు 21 సంవత్సరాలు కులం మాలవృత్తి విద్యార్థి శ్రీనగర్ కాలనీకి చెందిన ఎన్‌జీఓఎస్ కాలనీ రోడ్డు హనుమకొండ. వాహన తనిఖీలో చేసిన వారిలో.. సురేష్ సీఐ, అశోక్ ఎస్ఐ, రాజకుమార్ ఎస్ఐ, క్రైమ్ కానిస్టేబుల్ క్రాంతి, కానిస్టేబుల్ రాజయ్య, రత్నాకర్, కానిస్టేబుల్ నాగరాజు సిఐ గన్మెన్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మజ్జిగ వితరణ

**ఎం ఎన్ న్యూస్, తొర్రూర్:**
మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం వేసవి ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వారి దాహార్తిని తీర్చేందుకు వేసవి ప్రారంభం నుండి (గత 20 రోజులుగా ప్రతిరోజు 50 లీటర్ల మజ్జిగ వితరణ పంపిణీని చేపట్టినామని, వేసవి ముగిసే వరకు ఈ కార్యక్రమం ఉంటుందని పట్టణ కేంద్రానికి చెందిన రమణ మెడికల్ షాప్ యజమాని నాళ్ళ కృష్ణమూర్తి తెలిపారు. అనంతరం ఈ మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని దాహార్తిని తీర్చుకున్న సందర్భంగా ఆర్టీసీలో పనిచేస్తున్న కండక్టర్లు డ్రైవర్లు, ప్రయాణికులు మాట్లాడుతూ వ్యాపార పనిలో బిజీగా ఉండి కూడా తమ పనులను వదులుకొని సేవా కార్యక్రమంలో ముందుకు వచ్చి మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని చేపట్టినందుకు నాళ్ళ కృష్ణమూర్తిని అభినందించారు. అనంతరం నాళ్ళ కృష్ణమూర్తి మాట్లాడుతూ సేవా కార్యక్రమాలలో అన్నదాన కార్యక్రమం, జలదాన కార్యక్రమం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టి ఇతిహాసాలలో కర్ణుడు బలి చక్రవర్తి వంటి మహామహులు కీర్తి ప్రతిష్టలు సంపాదించుకొని చరిత్రలో మరువలేని స్థానం సంపాదించుకున్నారన్నారు అందుకే అన్ని దానాలలో కెల్లా అన్నదానం, జలదానం చాలా గొప్పదని, ఈ కార్యక్రమాలు చేపట్టడం ద్వారా మనిషికి మనిషి సహకరిస్తున్న తీరులో నిగూఢమైన ఆత్మసంతృప్తి దాగి ఉందన్నారు.

# మోడీ 400 కష్టమేనా?

## ఏపీలో మళ్లీ ఆయనే! తెలంగాణలో హస్తవాసి..!

**ఎంఎన్ న్యూస్, న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న వేళ ప్రజల నాడి తెలుసుకునేందుకు పలు సర్వే సంస్థలు, జాతీయ, ప్రాంతీయ మీడియా ఛానళ్లు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. వీటిలో ఇప్పటికే కొన్ని సంస్థలు వివిధ సమయాల్లో చేసిన సర్వే ఫలితాలను కూడా వెల్లడించాయి. వీటిలో మెజార్టీ సర్వేలు కేంద్రంలో మోడీ సర్కార్ కే జై కొట్టేశాయి. అయితే మోడీ ఆశిస్తున్న 400 సీట్ల మార్కును దాటతారని ఏ ఒక్కరూ చెప్పడం లేదు.

### ఎన్డీటీవీ పోల్ ఆఫ్ ఒపీనియన్ పోల్స్..

అలాగే ఏపీలో జరిగే అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలపైనా తమ అంచనాలు వెల్లడించాయి. ఇదే క్రమంలో ఇప్పుడు వివిధ సర్వేలను కలిపి రూపొందించిన ఎన్డీటీవీ పోల్ ఆఫ్ ఒపీనియన్ పోల్స్ రిపోర్ట్ కూడా వచ్చేసింది. ఇందులో ఏబీపీ, జీ న్యూస్, ఇండియా టీవీ, టైమ్స్ వంటి ఛానళ్లు ఇచ్చిన సర్వేల్ని కలిపి ఎన్డీటీవీ పోల్ ఆఫ్ ఒపీనియన్ పోల్స్ ఫలితాలను ఇవాళ వెల్లడించింది. ఇందులో మోడీ 400 సీట్ల టార్గెట్ చేరుకోవడం లేదని, అయితే 2019 కంటే మెరుగైన ఫలితాలు సాధిస్తారని తేలింది.

### ఎన్డీయేకు 365 సీట్లు

ఈసారి లోక్ సభ ఎన్నికల్లో ఎన్డీయేకు 365 సీట్లు వస్తాయని ఎన్డీటీవీ పోల్ ఆఫ్ ఒపీనియన్ పోల్స్ వెల్లడించింది. 2019లో ఎన్డీయే కూటమికి 353 సీట్లు వచ్చాయి. ఇందులో బీజేపీ ఏకంగా 303 సీట్లు సాధించింది. ఈ లెక్కన చూస్తే ఈసారి గతం



కంటే ఎన్డీయే 3.4 శాతం అదనంగా సీట్లు సాధిస్తున్నట్లు తేలింది. అలాగే బీజేపీకి 2014, 2019లో ప్రత్యర్థిగా ఉన్న యూపీఏ వరుసగా 40, 60 సీట్లు సాధించగా.. ఈసారి ఇండియా కూటమిగా ఏర్పడిన తర్వాత 122 సీట్లు సాధించబోతున్నట్లు ఎన్టీటీవీ అంచనా వేస్తోంది. ఇది గతంతో పోలిస్తే ఏకంగా 35 శాతం అదనం.

### ఇక్కడ ఎన్డీయే క్లీన్ స్వీప్

ఈసారి ఎన్డీయే కూటమి మొత్తం 8 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో క్లీన్ స్వీప్ చేయబోతున్నట్లు ఎన్డీటీవీ పోల్ ఆఫ్ ఒపీనియన్ పోల్స్ అంచనా వేసింది. ఇందులో ఢిల్లీతో పాటు గుజరాత్, అరుణాచల్ ప్రదేశ్, రాజస్తాన్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, చండీఘడ్, దాద్రానగర్ హవేలీ, డామన్ దయ్యూ ఉన్నాయి. ఆయా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో మొత్తం 72 ఎంపీ సీట్లు ఉన్నాయి. అలాగే హిందీ హార్ట్ ల్యాండ్ రాష్ట్రాలుగా భావించే యూపీ, బీహార్, మధ్యప్రదేశ్ లోనూ పట్టు కొనసాగిస్తుందని తేలింది. బెంగాల్, మహారాష్ట్రలో మాత్రం ముఖాముఖీ పోటీలు తప్పట్లేదు. దక్షిణాదిన నిరాశ తప్పేలా లేదు.

### ఏపీలో మళ్లీ జగన్..



ఎన్డీటీవీ పోల్ ఆఫ్ ఒపీనియన్ పోల్స్ ప్రకారం మరోసారి ఏపీలో వైఎస్ జగన్ నేతృత్వంలోని వైఎస్సార్సీపీ ఘన విజయం సాధించడం ఖాయమని తేలిపోయింది. రాష్ట్రంలోని 25 ఎంపీ సీట్లలో వైసీపీకి 16 దక్కే అవకాశమున్నట్లు సర్వే తేల్చింది. ఈ ప్రభావం అసెంబ్లీ ఫలితాల్లోనూ ప్రతిబింబించబోతున్నట్లు తెలిపింది. మరోవైపు తెలంగాణలో కాంగ్రెస్ కు 9 సీట్లు, బీజేపీకి 4, బీఆర్ఎస్ కు 3, ఎంఐఎంకు ఒక్క సీట్లు వస్తాయని పేర్కొంది.



## ఐటీ కంపెనీ ఉద్యోగులకు గుడ్ న్యూస్

### అందరికి సెలవు, మీ జీతం మాత్రం కట్ కాదు, ఎందుకంటే!

ఐటీ హబ్ బెంగళూరులో ప్రతిసారి పౌర సంస్థలు, ఎన్నికల అధికారులు ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు అవగాహన కల్పించడం వంటి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుంటారు. అదేవిధంగా ఈసారి అనేక కార్యక్రమాలు చేపట్టారు. అందులో భాగంగానే ఐటీ బీటీ ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని జిల్లా ఎన్నికల అధికారులు, బీబీఎంపీ చీఫ్ కమిషనర్ తుషార్ గిరినాథ్ సూచించారు. బెంగళూరులో ఐటీ-బీటీ శాఖ సహకారంతో జిల్లా ఎన్నికల అధికారి తుషార్ గిరినాథ్ ఐటీ-బీటీ సంస్థల అధినేతలతో సమావేశం నిర్వహించారు. ఐటీ-బీటీ సంస్థల్లో పనిచేస్తున్న సిబ్బందికి లోక్ సభ ఎన్నికల పోలింగ్ రోజు సెలవు ఇవ్వాలని, అందరికీ ఓటింగ్ తప్పనిసరి చేయాలని ఐటీ-బీటీ సంస్థల యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేశారు. ఐటీ బీటీ కంపెనీల యాజమాన్యంతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్నికల అధికారులు పాల్గొన్నారు. సమావేశం పూర్తి అయిన తరువాత లోక్ సభ ఎన్నికల పోలింగ్ తేదీన వేతనంతో కూడిన సెలవుల కోసం ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల గురించిన సమాచారాన్ని పంచుకున్నారు. అన్ని ఐటీ-బీటీ సంస్థల్లో పనిచేస్తున్న సిబ్బందికి వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని కర్ణాటక ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై ఐటీ బీటీ సంస్థలలోని అధికారులకు అందరికీ సమాచారం అందించారు. ఐటీ బీటీ సంస్థ అధిపతులందరూ పోలింగ్ రోజు ఉద్యోగులకు సెలవు ఇచ్చేందుకు అంగీకరించారు. ఓటింగ్‌పై అవగాహన కల్పించాలని కూడా ఐటీ బీటీ సంస్థల యజమాన్యంకు చెప్పినట్లు ఎన్నికల అధికారులు మీడియాకు చెప్పారు. ఓటు హక్కు వినియోగించుకోవాలని అవగాహన కల్పించేందుకు బెంగళూరులోని ఐటీ-బీటీ సంస్థలు ఎక్కువగా ఉన్న చోట ఓటింగ్‌పై అవగాహన కల్పిస్తున్నారు. ఐటీ బీటీ సంస్థలు హెచ్ఆర్ఎంఎస్ వ్యవస్థను కలిగి ఉన్నాయని, దీని ద్వారా సిబ్బందికి తప్పకుండా ఓటు వేయాలని మెసేజ్ లు పంపించాలని సూచించామని ఎన్నికల అధికారులు తెలిపారు. ఇతర రాష్ట్రాలకు చెందిన ఐటీ-బీటీ సంస్థల్లో ఇక్కడ పనిచేస్తున్న ఉద్యోగులకు ఇక్కడ ఓటు హక్కు లేదు. మరికొందరు ఇంటి నుంచే పని చేయడంతో పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు వేయలేకపోతున్నారు. దానికి తోడు పోలింగ్ బూత్ లలో సరైన వ్యవస్థ లేదన్న వైఖరి ఉంది. ఈ పోలింగ్ బూత్‌లలో అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు తెలియజేసారు. అన్ని సంస్థల సిబ్బంది ఓటు వేయాలని, అందుకే సెలవుతో కూడిన వేతనం ఇవ్వాలని ఆ సంస్థలకు సూచించామని ఐటీ బీటీ విభాగం కార్యదర్శి ఏక్ రూప్ కౌర్ మీడియాకు చెప్పారు.

## నిన్న కానిస్టేబుల్ - నేడు సివిల్స్ ర్యాంకర్...

### తెలుగువాడి ఆసక్తికర ప్రయాణం!



**ఎంఎన్ న్యూస్, ప్రకాశం :** జాగా సివిల్స్ - 2023 ఫలితాలు విడుదలైన సంగతి తెలిసిందే. ఈ ఫలితాల్లో పలు తెలుగు తేజాలూ మెరసాయి! ఈ క్రమంలో... ప్రకాశం జిల్లాకు చెందిన ఉదయ్ కృష్ణా రెడ్డి తాజాగా విడుదలైన ఫలితాల్లో 780వ ర్యాంక్‌ను సొంతం చేసుకున్నాడు. ఈ సందర్భంగా ఆయనకు సంబంధించిన ఆసక్తికరమైన విషయం వెలుగులోకి వచ్చింది. ఇందులో భాగంగా సీఐ అవమానించడాన్ని ఛాలెంజ్ గా తీసుకుని సివిల్స్ విజేతగా నిలిచారు! అవును... ఉదయ్ కృష్ణారెడ్డి 2012లో కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ఈ క్రమంలో... 2019 వరకు ఆ ఉద్యోగం చేశాడు. అయితే... తోటి ఉద్యోగుల ముందు ఓ సీఐ తనను తీవ్రంగా అవమానించటాన్ని ఉదయ్ తట్టుకోలేకపోయాడట. దీంతో... అవమానాన్ని చాలెంజ్‌గా తీసుకున్న కృష్ణారెడ్డి... కీలక నిర్ణయం తీసుకున్నాడు. అందులో భాగంగా... వెంటనే కానిస్టేబుల్ ఉద్యోగానికి రాజీనామా చేశాడు. సివిల్స్‌కు సన్నద్ధమయ్యాడు. నాలుగో ప్రయత్నంలో సివిల్స్ ర్యాంక్ సాధించాడు. పూర్తి వివరాల్లోకి వెళ్తే... ఏపీలోని ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, ఊళ్లపాలెం గ్రామానికి చెందిన ఉదయ్ కృష్ణారెడ్డి తన చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయాడు. అప్పటి నుంచీ తన నానమ్మ దగ్గరే పెరిగాడు. ఈ క్రమంలోనే 2012లో కానిస్టేబుల్ ఉద్యోగాన్ని సాధించాడు. ఆ ఉద్యోగంలో ఏడేళ్లు పనిచేశాక.. రాజీనామా చేసి సివిల్స్ కు ప్రిపేర్ అయ్యాడు. మూడుసార్లు సక్సెస్ కాలేకపోయినా పట్టు వదలలేదు.. నాలుగో ప్రయత్నంలో సక్సెస్ అయ్యాడు! ఈ సందర్భంగా స్పందించిన ఉదయ్... 60 మంది పోలీసుల ముందు ఓ సీఐ తనను తీవ్రంగా అవమానించాడని.. వ్యక్తిగతంగా టార్గెట్ చేశాడని తెలిపారు. ఈ క్రమంలోనే ఆ కానిస్టేబుల్ ఉద్యోగానికి రాజీనామా చేసి, ఆ వెంటనే సివిల్స్ కు ప్రిపరేషన్ మొదలుపెట్టినట్లు తెలిపాడు.. నాలుగో ప్రయత్నంలో సక్సెస్ అయినట్లు వెల్లడించాడు!

## సంవత్సరానికి 10 వంటగ్యాస్ సిలిండర్లు ఉచితం

**ఎంఎన్ న్యూస్, న్యూఢిల్లీ :** ఈ నెల 19వ తేదీన లోక్‌సభ ఎన్నికల పర్వం మొదలు కాబోతోంది. ఏడు దశల్లో ముగిసే ఎన్నికలు ఇవి. తొలి విడత పోలింగ్ 19వ తేదీన షెడ్యూల్ అయింది. మొత్తం 21 రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లో 102 స్థానాలకు పోలింగ్ నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది కేంద్ర ఎన్నికల సంఘం. జూన్ 1వ తేదీ నాటితో ఏడు దశల పోలింగ్ ముగుస్తుంది. 4వ తేదీన ఓట్లను లెక్కిస్తారు. ఈ ఎన్నికల నేపథ్యంలో.. ప్రచార వేడి పతాక స్థాయికి చేరుకుంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ- ఎన్డీఏ, ప్రతిపక్షాల ఉమ్మడి కూటమి ఇండియా ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. గెలిచి తీరాలనే పట్టుదలను ప్రదర్శిస్తోన్నాయి. దీనికోసం అవసరమైన వ్యూహాలను రూపొందించుకున్నాయి. పశ్చిమ బెంగాల్‌లోని 42 లోక్‌సభ స్థానాలకు అన్ని దశల్లో అంటే ఏడు విడతల్లో పోలింగ్ జరుగనుంది. ఈ నెల 19వ తేదీన తొలివిడతలో కూచ్‌బిహార్, అలీపూర్‌దార్, జల్‌పాయ్‌గురి లోక్‌సభ నియోజకవర్గాల్లో పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో- అధికార తృణమూల్ కాంగ్రెస్.. తన ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసింది. పార్టీ అధినేత్రి, ముఖ్యమంత్రి మమత బెనర్జీ దీన్ని విడుదల చేశారు. పలు సంక్షేమ, ప్రజాకర్షక పథకాలను ఇందులో ప్రకటించారు.

1. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ప్రతి కుటుంబానికి కూడా సంవత్సరానికి 10 వంటగ్యాస్ సిలిండర్లను ఉచితంగా సరఫరా చేస్తామని మమత బెనర్జీ హామీ ఇచ్చారు. పేద కుటుంబాలు ఒక్క రూపాయి కూడా వంటగ్యాస్ సిలిండర్ల కోసం చెల్లించనక్కర్లేదు. దానికి అయ్యే ఖర్చు మొత్తాన్ని కూడా ప్రభుత్వమే భరిస్తుంది.
2. రేషన్ కార్డు ప్రతి కుటుంబానికీ ప్రతి నెలా అయిదు కేజీల బియ్యం ఉచితంగా పంపిణీ. కార్డుదారుల ఇళ్ల వద్దకే రేషన్ బియ్యాన్ని చేరవేస్తామని మమత బెనర్జీ భరోసా ఇచ్చారు. ఈ విషయంలో ఆ పార్టీ ఏపీలో అమలవుతున్న ఇంటింటికీ బియ్యం పంపిణీ పథకాన్ని అనుసరించినట్టయింది.
3. పెట్రోల్, డీజిల్ ధరలను నియంత్రించడానికి ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు. దీనికోసం ఇంధన ధరల స్థిరీకరణ నిధిని అందుబాటులోకి తెస్తామని పేర్కొన్నారు. వాహనదారులకు అనుకూలంగా ఉండేలా పెట్రోల్, డీజిల్ ధరలను నిర్ధారిస్తారు. దానిపై ఎంత పెరిగినప్పటికీ- దానికి అయ్యే ఆర్థిక భారాన్ని ప్రభుత్వమే భరిస్తుంది.
4. ఉన్నత విద్య స్కాలర్‌షిప్‌లను అందుకుంటోన్న ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ విద్యార్థుల భారీగా పెంపు. వృద్ధాప్య పెన్షన్‌ను అందుకుంటోన్న వారికి ఇప్పుడు మంజూరు చేస్తోన్న పెన్షన్ మొత్తానికి అదనంగా ప్రతి నెలా 1,000 రూపాయలు మంజూరు. సంవత్సరానికి 12,000 రూపాయల అదనంగా ఇస్తామని హామీ.







## పెద్దమ్మగడ్డ స్మశాన వాటికకు ఎన్నికల కోడ్ వర్తించదా.....


**ఎమ్ఎన్ న్యూస్, హన్మకొండ :** దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్న గ్రేటర్ పరిధిలోని.... పెద్దమ్మగడ్డ స్మశాన వాటికలో వర్తించవా అంటూ... స్థానికులు ప్రశ్నించారు.... జిల్లాలోని ఎన్నికల అధిలారులు నిద్ర మత్తులో ఉంటూ.... కెవలం.... ప్రేక్షక పాత్ర పోహత్తున్నాయి..అధికారులు ఇప్పటికైనా శ్మశాన వాటిక ప్రహారి గోడపై ఉన్న అన్ని రాజకీయాల నాయకుల ఫోటోలు తీసివేయాలని మహానగరంలో పత్రిక నిర్వాహకులు విజ్ఞప్తి చేస్తున్నారు....

# అయోధ్య రామమందిరంలో అద్భుతం..



**ఎంఎన్ న్యూస్, అయోధ్య :** రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా ఈ పర్వదినం వైభవంగా జరుపుకున్నారు. తెల్లవారు జాము నుంచే భక్తులతో కిటకిటలాడాయి. ఏపీలో కడప జిల్లాలోని ఒంటిమిట్ట కోదండరామాలయంలో బ్రహ్మోత్సవాలు మొదలయ్యాయి. తెలంగాణలో భద్రాచలంలో కన్నులపండువగా సీతారాముల కల్యాణం కొనసాగింది. అటు ఉత్తరప్రదేశ్ అయోధ్య రామమందిరానికి భక్తులు పోటెత్తారు. శ్రీరామనవమి నాడు రామ్ లల్లాను దర్శించుకోవడానికి లక్షలాది మంది భక్తులు బారులు తీరారు. తెల్లవారు జామున 4 గంటల నుంచే ఆలయం వద్ద రద్దీ నెలకొంది. బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ అనంతరం తొలి రామనవమి ఇదే కావడం వల్ల దేశం నలుమూలల నుంచీ భక్తులు అయోధ్యకు చేరుకున్నారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని సూర్య భగవానుడి కిరణాలు బాల రాముడి విగ్రహం నుదుటిని తాకాయి. ఈ మధ్యాహ్నం సరిగ్గా 12 గంటలకు సూర్యకిరణాలు విగ్రహం నుదుటిని స్పృశించాయి. ఈ కార్యక్రమానికి సూర్య తిలక్ అని పేరు పెట్టారు. మూడు నుంచి మూడున్నర నిమిషాల పాటు సూర్యకిరణాల వెలుగులో బాలరాముడు భక్తులకు దర్శనం ఇచ్చాడు. ఆ సమయంలో రామమందిరం గర్భగుడిలో విద్యుద్దీపాలన్నింటినీ ఆర్పివేశారు. సూర్యకిరణాలు, హారతి వెలుగులో మెరిసిపోయాడు అత్యంత రమణీయంగా కనిపించాడు. 58 ఎంఎం డయామీటర్ల మేర విస్తీర్ణం గల లెన్సులను అమర్చారు. వాటి మీద సూర్య కిరణాలు పడి.. అవి విగ్రహం ప్రతిబింబించేలా ఏర్పాట్లు చేశారు. దీనికోసం రూర్కీలోని కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్- సెంట్రల్ బిల్డింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ సైంటిస్టుల సహకారాన్ని తీసుకుంది శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్. దీనికోసం శక్తిమంతమైన అద్దాలు, లెన్సులను ఉపయోగించింది. ఈ వైభవాన్ని ప్రత్యక్షంగా తిలకించే అవకాశం భక్తులకు కలిగింది. భక్తులు దీన్ని తిల కించడానికి ఆలయం పరిసరాలు, అయోధ్యలో మొత్తం 100 ఎల్ఈడీ స్క్రీన్లను అమర్చారు.

## భావోద్వేగానికి గురైన ప్రధాని మోదీ





దేశవ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. శ్రీరామనవమి సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అయోధ్య రామ మందిరాన్ని గుర్తుచేసి, అయోధ్య రామాలయ నిర్మాణం తర్వాత జరుగుతున్న తొలి ఉత్సవం అని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. శ్రీరామ నవమి సందర్భంగా ప్రధాని మోదీ ఆకాంక్ష శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న నా కుటుంబ సభ్యులందరికీ శుభాకాంక్షలు అని పేర్కొన్న ప్రధాని నరేంద్ర మోదీ శ్రీరాముని దయవల్ల ఈ ఏడాది అయోధ్యలో శ్రీరామ మందిరం ప్రారంభోత్సవాన్ని, బాల రాముని ప్రాణ ప్రతిష్టను చూడగలిగాను అని ఆయన వ్యాఖ్యానించారు. ఆదర్శ పురుషుడైన రాముడు జీవితం, ఆయన ఆశయాలు అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణానికి ఆధారాలు అవుతాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆకాంక్షించారు. ఇదే సమయంలో తన హృదయం భావోద్వేగం, కృతజ్ఞతతో నిండిపోయింది అని పేర్కొన్న మోదీ అయోధ్యలో రామ మందిరం ప్రారంభోత్సవం, బాల రామయ్య విగ్రహ ప్రతిష్టాపన ఇప్పటికీ నా మదిలో శక్తిని నింపుతున్నాయి అని పేర్కొన్నారు. రాము కృప వల్ల ఈ సంవత్సరం లక్షలాది మందితో కలిసి అయోధ్య రామ మందిరాన్ని ప్రారంభించుకున్నామని మోదీ భావోద్వేగానికి గురయ్యారు. ఐదు శతాబ్దాల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత అయోధ్య రాముని దివ్య మందిరంలో విగ్రహ ప్రతిష్టాపన జరిగిన తర్వాత జరుగుతున్న తొలి రామనవమి ఇది అని పేర్కొన్న ప్రధాని మోదీ ఐదు శతాబ్దాల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత అక్కడ ఈ ఉత్సవాన్ని నిర్వహించుకునే భాగ్యం కలిగిందని పేర్కొన్నారు. భారతదేశ ప్రజల ఎన్నో సంవత్సరాల కఠిన తపస్సు, త్యాగాల ఫలితంగా నేడు అయోధ్య రామ మందిరంలో నవమి వేడుకలు జరుపుకుంటున్నా మని మోదీ భావోద్వేగానికి గురయ్యారు. ఆలయ నిర్మాణం కోసం జీవితం అంకితం చేసిన వారిని స్మరించుకోవాలి శ్రీరాముడు భారతీయ ప్రజల హృదయాలలో ఉన్నాడని ఆలయ నిర్మాణం కోసం తమ జీవితాన్ని అంకితం చేసిన అసంఖ్యాక రామభక్తులు, ఎంతోమంది సాధువులు, రామాలయ నిర్మాణం కోసం పడిన మహానుభావులను ఈ సందర్భంగా గుర్తు స్మరించుకోవాల్సిన ఈ ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. తన్మయత్వానికి లోనైన ప్రధాని మోదీ రామయ్య ఆశీస్సులు స్వయం సమృద్ధ భారత దేశ సంకల్పానికి కొత్త శక్తిని అందిస్తాయని విశ్వసిస్తున్నానన్నారు. శ్రీరాముని పాదాలకు ప్రణామాలు అంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శ్రీరామనవమి పర్వదినాన ఆధ్యాత్మిక తన్మయత్వానికి, భావోద్వేగానికి లోనయ్యారు.



# ఈసారి మోడీ వేవ్ లేదు..

## తేల్చేసిన బీజేపీ మహిళా ఎంపీ అభ్యర్ధి నవనీత్ కౌర్..!

**ఎంఎన్ న్యూస్, న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల సందడి నెలకొంది. రాజకీయ పార్టీలు ప్రత్యర్థులపై పైచేయి సాధించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. గతంలో రెండు సార్వత్రిక ఎన్నికల్లోనూ నరేంద్ర మోడీ కచ్చితంగా ప్రధాని కావాలని భారతీయులు ముఖ్యంగా ఉత్తర భారతీయులు కోరుకోవడంతో ఆయనకు ఎదురేలేకుండా పోయింది. ఈసారి కూడా గెలిచి హ్యాట్రిక్ విజయం అందుకునేందుకు రెండేళ్లుగా మోడీ పలు వ్యూహాలు రచించారు. అయినా ఇవేవీ పనిచేయడం లేదా ? అంటే చాలా చోట్ల అవుననే సమాధానమే వస్తోంది. ఈసారి ఎన్నికల్లో మోడీ వేవ్ లేదని స్వయంగా బీజేపీ నుంచి మహారాష్ట్రలోని అమరావతి లోక్ సభ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న మహిళా అభ్యర్థి నవనీత్ కౌర్ రాణా తేల్చిచెప్పేశారు. ఈ మేరకు ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. గత సార్వత్రిక ఎన్నికల్లో అమరావతి సీటు నుంచే స్వతంత్ర ఎంపీగా గెలిచిన నవనీత్ రాణా ఈ మధ్యే బీజేపీలో చేరి టికెట్ తెచ్చుకున్నారు. కానీ పోటీకి వచ్చే సరికి ఆమెకు సీన్ అర్ధమవుతోంది. తాము ఈ ఎన్నికలను గ్రామ పంచాయతీ ఎన్నికల మాదిరిగానే పోరాడాలని నవనీత్ కౌర్ తెలిపారు. మధ్యాహ్నం 12 గంటల వరకు ఓటర్లందరినీ బూత్‌కు తీసుకొచ్చి ఓటు వేయమని చెప్పాల్సి వస్తుందన్నారు. మోదీ వేవ్ ఉందన్న భ్రమల్లో ఉండకండని పార్టీ నేతలకు, కార్యకర్తలకు నవనీత్ కౌర్ సూచించారు. గతంలో తాను మోడీ పవనాలు వీచినా తాను స్వతంత్ర ఎంపీగా గెలిచిన విషయాన్ని గుర్తుచేస్తూ ఈసారి ఎంత కష్టపడాలో ఆమె తెలిపారు. బీజేపీ ఎంపీ నవ్ నీత్ కౌర్ వ్యాఖ్యలపై ఎన్సీపీ స్పందించింది. రాణా ఏం మాట్లాడినా అది వాస్తవమని, అది ఆమెకూ తెలుసని ఎన్సీపీ అధికార ప్రతినిధి మహేష్ తపసే తెలిపారు. మోదీ వేవ్ లేదని బీజేపీకే తెలుసన్నారు. విపక్షాలను చీల్చి నేతలను పార్టీలో చేర్చుకున్నప్పుడే బీజేపీకి ఇది అర్ధమైందన్నారు.

# నేత్రపర్వంగా సీతారాముల కళ్యాణం..!!

## ప్రభుత్వం తరుపున పట్టువస్త్రాలు సమర్పించిన సీఎస్

## రామనామస్మరణతో మార్మోగిన ఆలయ పురవీధులు

**ఎంఎన్ న్యూస్, భద్రాచలం :** శ్రీరామ నవమి వేడుకలు వాడవాడలా ఘనంగా నిర్వహించారు. భద్రాచల క్షేత్రంలో సీతారాముల కల్యాణం నేత్రపర్వంగా సాగింది. తెల్లవారు జామునే ఆలయ ద్వారాలను తెరిచి అర్చకులు.. రామయ్యకు సుప్రభాత సేవ జరిపారు. అనంతరం తిరువారాధన, ఆరగింపు, మంగళ శాసనం, అభిషేకం ఆ తర్వాత ధ్రువమూర్తులకు కల్యాణం నిర్వహించారు. తర్వాత కల్యాణ మూర్తులను పల్లకీలో ఉంచి మంగళ వాయిద్యాల మధ్య మిథిలా మైదానంలోని కల్యాణ మండపానికి వేంచేపు చేశారు. సీఎస్ పట్టు వస్త్రాల సమర్పణ కల్యాణం సందర్భంగా సీతారామచంద్ర స్వామి వారలకు ప్రభుత్వం తరఫున రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. రజత సింహాసనంపై సీతారామచంద్ర స్వాములను ఆసీనులను చేశారు. తిరువారాధన, విశ్వక్సేన పూజ, పుణ్యహావచనం నిర్వహించి మండప శుద్ధి చేశారు. 'యుంజానహః ప్రథమం' అనే మంత్రాని పఠిస్తూ వేద పండితులు ప్రజా సంపత్వర్ధం 'శ్రీయం ఉద్వాః హిష్ఠే' అన్న సంకల్పంతో స్వామి వారికి ఎదురుగా సీతమ్మను కూర్చోబెట్టి కన్యావరణలు జరిపారు. మోక్షబంధం, ప్రతిసర బంధనం, ద్వితీయ సువర్ణ యజ్ఞోపవీత ధారణ గావించారు.

### ఘనంగా కల్యాణం

వధూవరుల వంశ గోత్రాలకు సంబంధించి ప్రవరలు వినిపించారు. అనంతరం ఆశీర్వచనం, పాద ప్రక్షాళన, పుష్పాదక స్నానం జరిపి వరపూజ



కార్యక్రం జరిపారు. కల్యాణం సందర్భంగా సంప్రదాయబద్ధంగా భక్తరామదాసు చేయించిన పచ్చల పతకం, చింతాకు పతకం, కలికితురాయి, రామమాడ తదితర ఆభరణాలను రామయ్యకు, సీతమ్మకు, లక్ష్మణ స్వామికి ధరింపజేశారు. అర్చక స్వాములు స్వామి వారికి నూతన వస్త్రాలను అలంకరించారు. అభిజిత్ లగ్నం సమయంలో సీతారాముల ఉత్సవమూర్తుల శిరసుపై జీలకర్రబెల్లం ఉంచి.. అనంతరం భక్తరామదాసు చేయించిన మంగళ సూత్రాలతో సూత్రధారణ, తలంబ్రాల కార్యక్రమం నిర్వహించారు. భారీగా తరలి వచ్చిన భక్తులు కల్యాణ వేడుకలో వేలాది మంది భక్తులు వీక్షించి పరవశించి పోయారు. కల్యాణం జరిగిన మిథిలా మైదానంతో ఆలయ పరిసరాలన్నీ రామనామస్మరణతో మార్మోగాయి. కల్యాణ వేడుక



సందర్భంగా మిథిలా స్టేడియాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఉత్సవాల్లో భాగంగా గురువారం పట్టాభిషేక కార్యక్రమం జరుగనున్నది. కల్యాణోత్సవంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టీస్ పీఎస్ నరసింహా, హైకోర్ట్ జడ్జి భీమపాక నగేష్ రామయ్య కల్యాణాన్ని వీక్షించారు.

# మాకు ఏమిచ్చారని మీకు ఓటేయాలి?

## భారతీయ జనతాపార్టీ/ఎన్డీఏ కూటమిపై నిప్పులు చెరిగిన రేవంత్ రెడ్డి



**ఎంఎన్ న్యూస్, కేరళ :** ఇంకో రెండు రోజుల్లో లోక్‌సభ ఎన్నికల పర్వం మొదలు కాబోతోంది. ఏడు దశల్లో ముగిసే ఎన్నికలు ఇవి. తొలి విడత పోలింగ్ 19వ తేదీన షెడ్యూల్ అయింది. మొత్తం 21 రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లో 102 స్థానాలకు పోలింగ్ నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది కేంద్ర ఎన్నికల సంఘం. జూన్ 1వ తేదీ నాటితో ఏడు దశల పోలింగ్ ముగుస్తుంది. 4వ తేదీన ఓట్లను లెక్కిస్తారు. ఈ ఎన్నికల నేపథ్యంలో.. ప్రచార వేడి పతాక స్థాయికి చేరుకుంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ- ఎన్డీఏ, ప్రతిపక్షాల ఉమ్మడి కూటమి ఇండియా ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. గెలిచి తీరాలనే పట్టుదలను ప్రదర్శిస్తోన్నాయి. దీనికోసం అవసరమైన వ్యూహాలను రూపొందించుకున్నాయి. కేరళలోని వాయనాడ్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి వరుసగా రెండోసారి ఎన్నికల బరిలో నిలిచారు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మాజీ అధినేత రాహుల్ గాంధీ. 2019 నాటి ఎన్నికల్లో ఆయన ఇక్కడి నుంచే విజయం సాధించిన విషయం తెలిసిందే. ఇప్పుడు కూడా ఆయన వాయనాడ్ నుంచే పోటీకి మొగ్గు చూపారు. ముమ్మరంగా ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రాహుల్ గాంధీ తరఫున తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాయనాడ్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. దీని పరిధిలోని వివిధ అసెంబ్లీ స్థానాల్లో రోడ్ షోల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతాపార్టీ/ఎన్డీఏ కూటమిపై నిప్పులు చెరిగారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఓటు అడిగే కనీస హక్కు బీజేపీకి గానీ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి గానీ లేదని రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. దక్షిణాదికి ఏమిచ్చారని ఓటు వేయాలని ప్రశ్నించారు. అబ్ కీ బార్ 400 పార్ అనే స్లోగన్ వినడానికి బాగానే ఉన్నప్పటికీ.. అన్ని సీట్లు రాబోవని ధీమా వ్యక్తం చేశారు. తన 10 సంవత్సరాల హయాంలో దేశాన్ని మోదీ భ్రష్టు పట్టించారని రేవంత్ రెడ్డి విమర్శించారు. దక్షిణాది రాష్ట్రాలు కూడా భారత్‌లో అంతర్భాగమేనని గుర్తు చేశారు. ఈ మధ్యకాలంలో మోదీ ఎందుకు దక్షిణాది రాష్ట్రాల్లో పర్యటిస్తోన్నారు?.. గుజరాత్‌కు కేటాయించిన బుల్లెట్ రైలును దక్షిణాదికి కూడా ఇస్తామని ఇప్పుడే ఎందుకు మేనిఫెస్టోలో పెట్టారని నిలదీశారు. రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, హోం మంత్రి, రక్షణ మంత్రి.. వంటి కీలక పదవుల్లో దక్షిణాది వారిని ఎంపిక చేశారా? అంటూ రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. బీజేపీని దక్షిణాది రాష్ట్రాలు ఎప్పుడో నిషేధించాయనీ పేర్కొన్నారు. వాయనాడ్‌లో పోటీలో ఉన్న ఎల్డీఎఫ్ అభ్యర్థికి కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఎందుకు మద్దతు ఇవ్వట్లేదని నిలదీశారు. బీజేపీ అభ్యర్థి సురేంద్రన్‌కు అండగా నిలిచారని విమర్శించారు.

# పవన్ కల్యాణ్ డబ్బులు, ఆస్తులపై...

## పోతిన మహేష్ సంచలన వ్యాఖ్యలు!

**ఎంఎన్ న్యూస్, ఆంధ్రప్రదేశ్ :** ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఏపీ రాజకీయాలు తీవ్రస్థాయిలో వేడెక్కుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అధికార పార్టీ - విపక్షాల మధ్య మాటల యుద్ధాలు తీవ్రమవుతున్నాయి. విమర్శలు - ప్రతి విమర్శలతో వాతావారణం తీవ్రంగా వేడెక్కుతుంది. ఈ నేపథ్యంలో.. ఇటీవల జనసేనకు రాజినామా చేసి, వైసీపీలో చేరిన పోతిన మహేష్ ఓ న్యూస్ ఛానల్ ఇంటర్వ్యూలో పవన్ కల్యాణ్ డబ్బులు, ఆస్తులపై ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. అవును... జనసేన పార్టీ టిక్కెట్ దక్కక పోవడంతో పవన్ కల్యాణ్ వ్యవహారశైలిపై తీవ్రస్థాయిలో ఫైరయిన పోతిన మహేష్... తాజాగా ఆయన ఆస్తులపైనా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాజాగా ఒక న్యూస్ ఛానల్ ఇంటర్వ్యూలో పాల్గొన్న పోతిన మహేష్‌కు ఓ ప్రశ్న ఎదురైంది. ఇందులో భాగంగా... పవన్ కల్యాణ్ సినిమాలు చేసి సంపాదించిన డబ్బు పార్టీకి ఖర్చుపెడుతున్నారని జన సైనికులు చెబుతుంటే.. డబ్బుల కోసం పవన్ సీట్లు అమ్ముకున్నారని పోతిన మహేష్ చెప్పడంపై ప్రశ్నించారు! దీంతో దీనికి సమాధనంగా స్పందించిన మహేష్.. 2014 నుంచి 2024 వరకూ పవన్ కల్యాణ్ చేసిన సినిమాలు ఎన్ని? ఎన్ని సూపర్ డూపర్ హిట్ అయ్యాయి? ఎన్ని డిజాస్టర్ అయ్యాయి? పవన్ కల్యాణ్ చేసిన సినిమాలు... అత్తారింటికి దారేది, గోపాల గోపాల, సర్దార్ గబ్బర్ సింగ్, కాటమ రాయుడు, అజ్ఞాతవాసి, వకీల్ సాబ్, భీమ్లా నాయక్, బ్రో అని చెబుతు.. ఈ సినిమాల మొత్తానికి ఆయనకు వచ్చిన రెమ్యునరేషన్ ఎంత? అని ప్రశ్నించారు. ఇదే క్రమంలో... 2014 నుంచి 2024వరకూ సినిమాల్లో ఆయనకు వచ్చిన రెమ్యునరేషన్ ఎంత..? ఆయన కట్టిన ఇన్ కం ట్యాక్స్ ఎంత..? ఆయన మెయిటినెన్స్ పోగా మిగిలింది ఎంత..? ఆయన పార్టీ కోసం ఖర్చు పెట్టింది ఎంత..? ఆయన కొన్న ఆస్తులు ఎంత..? అని ప్రశ్నించారు. ఇదే సమయంలో పవన్ కల్యాణ్‌కి డబ్బులు ఎవరు ఇస్తున్నారనేది బహిరంగ సత్యం అని చెబుతూ... చంద్రబాబు నుంచి, టీడీపీ నేతల నుంచి పవన్ కు డబ్బులు వస్తున్నాయనేది అంతటా చర్చ నడుస్తుందని తెలిపారు. ఇదే క్రమంలో ఖచ్చితంగా పవన్ కల్యాణ్‌కి ఉన్న ఆస్తుల వివరాలను ఎన్నికలకు ముందే బయటపెడతానంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. పైగా తాను ఒక మాట చెబితే దానికి కట్టుబడి ఉంటానని వెల్లడించారు. దీంతో... పోతిన మహేష్‌కు తెలిసి పవన్ కల్యాణ్ 2014 - 2024 వరకూ కొన్న ఆస్తులు ఎంత అనేది ఇప్పుడు ఆసక్తిగా మారింది!

# తెలంగాణకు ఎల్లో అలర్ట్

**ఎంఎన్ న్యూస్, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండతీవ్రత ఎక్కువగా ఉంటోంది. పలు జిల్లాల్లో వడగాలులు వీస్తున్నాయి. దీంతో ప్రజలు ఉదయం నుంచి సాయంత్రం వరకు బయట తిరగాలంటేనే భయపడుతున్నారు. ఈ నేపథ్యంలో మరోసారి ప్రజలకు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్రంలో రాగల మూడు రోజులు 2 నుంచి 3 డిగ్రీ సెంటిగ్రేడ్‌ల వరకు అధిక ఉష్ణోగ్రత్తలు నమోదయ్యే అవకాశం ఉందని హైదారాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. బుధ, గురు, శుక్రవారాల్లో పలు జిల్లాలలో వడగాల్పులు వీచే అవకాశం ఉందని తెలిపింది. బుధవారం మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ వడగాలులు వీచనున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. గురువారం నుంచి కొమురంభీం



### ఆ సమయంలో బయటికి రావొద్దు

ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాల పల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల్లో వడగాల్పులు వీస్తాయని ఐఎండీ పేర్కొంది. ఈ జిల్లాలకు వాతావరణ శాఖ అధికారులు మూడు రోజుల పాటు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4:30 వరకు ప్రజలెవరూ బయటకు రావొద్దని వాతావరణ శాఖ హెచ్చరించింది. అత్యవసర పరిస్థితుల్లో రావాల్సి వస్తే, తగు జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. డీహైడ్రేట్ బారిన పడకుండా ఉండేందుకు పళ్లరసాలు, ఓఆర్ఎస్ ద్రావణాలను తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. మరోవైపు, ద్రోణి ఒకటి దక్షిణ విదర్భ నుంచి మరాఠ్వాడ, ఉత్తర అంతర్గత కర్ణాటక నుంచి దక్షిణ అంతర్గత కర్ణాటక వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో కొనసాగుతోందని ఐఎండీ పేర్కొంది. ద్రోణి మన్నార్ గల్ఫ్ నుంచి అంతర్గత తమిళనాడు, రాయలసీమ మీదుగా దక్షిణ తెలంగాణ వర కు సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తులో కొనసాగుతోందని స్పష్టం చేసింది. నేటి నుంచి మూడు రోజుల పాటు కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు అక్కడ అక్కడ కురిసే అవకాశం ఉందని తెలిపింది.

# కీలక నియోజకవర్గంలో అభ్యర్ధిని మార్చిన చంద్రబాబు..!!

**ఎంఎన్ న్యూస్, విశాఖ :** ఏపీలో రేపటి నుంచి నామినేషన్లు ప్రారంభం కానున్నాయి. మూడు పార్టీల కూటమిలో కొన్ని సీట్ల మార్పు పైన కసరత్తు జరుగుతోంది. అనపర్తి, ఉండి తంబళ్లె పల్లె, జమ్మలమడుగు స్థానాల పైన టీడీపీ, బీజేపీ మధ్య చర్చలు జరుగుతున్నాయి. సర్వే నివేదిక ఆధారంగా అభ్యర్దుల మార్పు పైన చంద్రబాబు తుది కసరత్తు చేస్తున్నారు. అందులో భాగంగా అనకపాల్లి పార్లమెంట్ పరిధిలోని మాడుగుల స్థానంలో ఇప్పటికే ప్రటించిన అభ్యర్దిని మార్చాలని చంద్రబాబు నిర్ణయించారు.



### మాడుగుల బరిలో బండారు

మాడుగుల నుంచి టీడీపీ అభ్యర్దిగా ఎన్నారై పైలా ప్రసాద్ ను చంద్రబాబు తొలుత ప్రకటించారు. ఇప్పటికే ఆయన ప్రచారం చేసుకుంటున్నారు. అయితే, సీటు పైన ఆశలు పెట్టుకున్న మాజీ ఎమ్మెల్యే రామానాయుడు సీటు రాకపోవటం పైన కన్నీటి పర్యంత మయ్యారు. టీడీపీ ప్రకటించిన ప్రసాద్ పైన సొంత పార్టీ నేతల నుంచే వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. దీంతో...అభ్యర్ది మార్పు పైన కొద్ది రోజులుగా చంద్రబాబు కసరత్తు చేస్తున్నారు. అనకాపల్లి నుంచి ఎంపీగా పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్ది సీఎం రమేష్ సైతం మాడుగులలో అభ్యర్దిని మార్చాలని చంద్రబాబును కోరారు.

### సీఎం రమేష్ జోక్యంతో...

తాజాతా చంద్రబాబు విశాఖ పర్యటనలో మాజీ మంత్రి బండారు సత్యనారాయణ తో మాట్లాడారు. మాడుగుల నుంచి పోటీ చేయాలని సూచించారు. పెందుర్తి సీటు జనసేనకు వెళ్ళటంతో బండారు ప్రచారానికి దూరంగా ఉన్నారు. తాను మాడుగుల నుంచి పోటీ చేయాలంటే తన కుమార్తెకు పెందుర్తి పార్టీ ఇంఛార్జ్ గా బాధ్యతలు కేటాయించాలని కోరారు. దీంతో..రంగంలోకి దిగిన సీఎం రమేష్ నేరుగా బండారు ఇంటికి వెళ్లి చర్చలు చేసారు. మాడుగుల నుంచి పోటీ చేయాలని కోరారు. చివరగా బండారు అంగీకరించారు. దీంతో..మాడుగుల సీటును బండారు కేయించిన చంద్రబాబు..పైలా ప్రసాద్ కు పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారు.

### టీడీపీలో సీట్ల మార్పు

మాడుగుల ఎమ్మెల్యేగా ఉన్న వైసీపీ నేత బూడి ముత్యాల నాయుడు ఈ సారి అనకాపల్లి ఎంపీగా పోటీ చేస్తున్నారు. ఆయన కుమార్తె అనురాధా మాడుగుల నుంచి ఎమ్మెల్యేగా పోటీలో ఉన్నారు. దీంతో, ఇప్పుడు బండారు సత్యానారాయణ అభ్యర్దిత్వం ఖరారు కావటంతో..ఆయన ప్రచారంలోకి దిగనున్నారు. టీడీపీ నుంచి అనపర్తి, ఉండి సీట్ల విషయంలోనూ ఈ రోజు పార్టీ అధినేత చంద్రబాబు స్పష్టత ఇచ్చే అవకాశం కనిపిస్తోంది. అనపర్తి సీటు తిరిగి టీడీపీకి దక్కితే నల్లిమిల్లి పోటీలో కొనసాగనున్నారు. ఉండి సీటు రఘురామ రాజుకు దక్కటం ఖాయంగా కనిపిస్తోంది.




# పవన్ నామినేషన్ ముహూర్తం ఫిక్స్

## అభ్యర్థులకు కీలక సూచనలు..!!

**ఎంఎన్ న్యూస్, పిఠాపురం :** జనసేనాని పవన్ కల్యాణ్ పార్టీ అభ్యర్థులను అప్రమత్తం చేసారు. ఎన్నికలకు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న పవన్ తన పార్టీ అభ్యర్థులను బి ఫారాలు అందించారు. బుధవారం టీడీపీ అధినేత చంద్రబాబుతో కలిసి పవన్ రెండు ఎన్నికల సభల్లో పాల్గొననున్నారు. రేపటి నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుండటంతో అభ్యర్థులు సిద్ధమవుతున్నారు. కూటమిలోని ఇతర పార్టీల నేతలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని పవన్ సూచించారు.



### బీ ఫారాల పంపిణీ

జనసేన రెండు ఎంపీ, 21 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తోంది. పవన్ కల్యాణ్ పిఠాపురం నుంచి బరిలో ఉన్నారు. ఇప్పటికే చంద్రబాబు, పవన్ ఉమ్మడి ప్రచారం కొనసాగిస్తున్నారు. పార్టీ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులకు పవన్ బీ ఫారాలు అందించారు. తొలి ఫారంను జనసేన కీలక నేత నాదేండ్ల మనోహర్, లోకం మాధవికి పవన్ అందజేశారు. తనతో సహా 20 మంది ఎమ్మెల్యే, ఇద్దరు ఎంపీ అభ్యర్థులకు బి ఫారాలను పవన్ ఇచ్చారు. పాలకొండ నుంచి జయకృష్ణ వ్యక్తిగత కారణాలతో రాలేకపోయారు. అభ్యర్థులు నామినేషన్ల దాఖలు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను పవన్ సూచించారు. నియోజకర్గాల్లో ప్రచారం పెంచాలని..మిత్రపక్షాలను కలుపుకు వెళ్లాలని నిర్దేశించారు.

### కీలక సూచనలు

ఈ ఎన్నికలు కీలకమైనవని చెప్పిన మనోహర్...ప్రతిఒక్కరూ క్షేత్ర స్థాయిలో పర్యటనలు, ప్రచారం చేయాలన్నారు. ఈ ఐదేళ్లల్లో జరిగిన దాడులు, దారుణాలు ప్రజలకు వివరించాలన్నారు. పవన్ కల్యాణ్ మనపై నమ్మకంతో అవకాశం కల్పించారని నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ప్రజలకు మనమేం చేస్తామో, ఏమి చేయగలమో వివరించాలన్నారు. బీజేపీ, టీడీపీ నేతలను కలుపుకుని విజయమే లక్ష్యంగా అడుగులు వేయాలన్నారు. తప్పకుండా నవ శకానికి నాందీ పలికేలా అందరూ కలిసి పని చేయాలని నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు.

### పవన్ నామినేషన్

పవన్ కల్యాణ్ అభ్యర్థులు పోటీ చేస్తున్న నియోజవర్గాల్లో ప్రచారం కోసం షెడ్యూల్ సిద్ధమవుతోంది. ఈ నెల 22న పిఠాపురంలో పవన్ తన నామినేషన్ దాఖలు చేయనున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు ఈ కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. బీజేపీ ముఖ్యనేతలు వచ్చే నెల తొలి వారంలో ఏపీలో ఎన్నికల ప్రచారానికి రానున్నారు. ప్రధాని మోడీ రెండు సభల్లో పాల్గొంటారని సమాచారం. అదే విధంగా అమిత్ షా, నడ్డాతో కలిసి చంద్రబాబు - పవన్ తమ ఎన్నికల ప్రచారం కొనసాగించనున్నారు. మేనిఫెస్టో పైన కసరత్తు కొనసాగుతోంది.

## రేపు లోకేష్, ఎల్లుండి చంద్రబాబు నామినేషన్లు..!

ఏపీలో సార్వత్రిక ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. రేపు రాష్ట్రంలో అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కాబోతోంది. దీంతో పాటే ఈ రెండు ఎన్నికలకు అభ్యర్థుల నామినేషన్ల ప్రక్రియ కూడా మొదలుకాబోతోంది. ఈ నేపథ్యంలో టీడీపీ అధినేత చంద్రబాబు, ఆయన తనయుడు నారా లోకేష్ కూడా నామినేషన్లు దాఖలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. మరోసారి మంగళగిరి, కుప్పంలో పోటీకి వీరిద్దరూ సిద్ధమయ్యారు. ముందుగా టీడీపీ యువనేత నారా లోకేష్ రేపు మంగళగిరిలో నామినేషన్ దాఖలు చేయాలని నిర్ణయించారు. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అభ్యర్థిగా లోకేష్ మంగళగిరిలో నామినేషన్ వేయనున్నారు. రేపు ఉదయం 9 గంటలకు మంగళగిరిలోని సీతారాముల ఆలయం నుంచి ర్యాలీగా బయలుదేరనున్న నారా లోకేష్.. అక్కడి నుంచి మిద్దె సెంటర్, వైష్ణవి కల్యాణమండపం, పాత బస్టాండ్ సెంటర్ మీదుగా ఎంటీఎంసీ కార్పొరేషన్ ఆఫీసు వరకు ర్యాలీ నిర్వహించి నామినేషన్ దాఖలు చేస్తారు. అలాగే టీడీపీ అధినేత చంద్రబాబు ఎల్లుండి కుప్పం అసెంబ్లీ సీటుకు నామినేషన్ దాఖలు చేయనున్నారు. అయితే చంద్రబాబుకు బదులుగా ఆయన సతీమణి నారా భువనేశ్వరి నామినేషన్ దాఖలు చేయబోతున్నారు. ఈ నెల 19న మధ్యాహ్నం 12:33 గంటలకు భువనేశ్వరి నామినేషన్ దాఖలు చేస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి. భారీ ర్యాలీతో భువనేశ్వరి నామినేషన్ దాఖలు చేసేలా టీడీపీ ఏర్పాట్లు చేస్తోంది. ఎల్లుండి ఉదయం కుప్పం ఆలయంలో పూజలు చేసి, అనంతరం ర్యాలీగా వెళ్లి భువనేశ్వరి చంద్రబాబు తరపున నామినేషన్ వేస్తారు.





# స్వతంత్ర అభ్యర్థిగా టీడీపీ మాజీ నేత

### రేపే నామినేషన్ ... ఎన్టీఆర్, వైఎస్సార్ ఫొటోలతో..!!

**ఎంఎన్ న్యూస్, నూజివీడు :** తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసిన సీనియర్ నాయకుడు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు.. స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిల్చున్నారు. గురువారం నామినేషన్ పత్రాలను దాఖలు చేయనున్నారు. ఈసందర్భంగా ఆయన భారీ ర్యాలీని నిర్వహించ నున్నారు. ఏలూరు జిల్లా నూజివీడుకు చెందిన ముద్దరబోయిన వెంకటేశ్వరరావుకు ఈ సారి ఎన్నికల్లో పోటీ చేయడానికి టికెట్ ఇవ్వలేదు తెలుగుదేశం పార్టీ. దీనితో ఆయన టీడీపీకి గుడ్‌బై చెప్పారు. అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరుతారంటూ మొదట్లో ప్రచారం జరిగింది కానీ అది వాస్తవ రూపాన్ని దాల్చలేదు. ఈ ఎన్నికల్లో నూజివీడు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగారాయన. నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తోన్నారు. ఇందులో ఎన్టీ రామారావు, డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఫొటోలను ఆయన వినియోగించుకుంటోండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. బీసీలు వెన్నెముకగా చెప్పే తెలుగుదేశం పార్టీ అధినాయకులు కష్టపడి పనిచేసిన అదే సామాజిక వర్గ నాయకులకు వెన్నుపోటు పొడుస్తోన్నారని ఆరోపించారు. పది సంవత్సరాలుగా కష్టపడి పార్టీని బలోపేతం చేసిన తనకు టికెట్ ను నిరాకరించడమే దీనికి నిదర్శనమని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు టీడీపీ అండగా నిలుస్తుందంటూ చంద్రబాబు చెప్పే మాటలన్నీ అవాస్తవాలేనని విమర్శించారు. కోట్లు గుమ్మరించిన బడా బాబులకు టికెట్లు ఇస్తోన్నాడని ధ్వజమెత్తారు. నిజమైన తెలుగుదేశం పార్టీ నాయకులను చందరబాబు వంచిస్తోన్నాడని ఆరోపించారు. నూజివీడు నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా తాను నామినేషన్ వేయదలచుకున్నానని ముద్దరబోయిన తెలిపారు. ఈ నేపథ్యంలో తనతో పాటు తన అభిమానులు, కార్యకర్తలను టీడీపీ బెదిరింపులకు పాల్పడుతోందని విమర్శించారు. ఇలాంటి బెదిరింపులకు తాను గానీ తన అభిమానులు గానీ భయపడబోరని స్పష్టం చేశారు.

# పవన్ అంటే ఇష్టమే .. కానీ జగనే సీఎం అవుతారు : హీరో విశాల్



**ఎంఎన్ న్యూస్, ఆంధ్రప్రదేశ్ :** ఏపీలో ఎన్నికల హీట్ మరింత పెరిగింది. అన్ని రాజకీయ పార్టీలు అభ్యర్థులను ప్రకటించి ప్రచారంలో దూసుకుపోతున్నాయి. గెలుపుపై రాజకీయ పార్టీలన్నీ కూడా ధీమా వ్యక్తం చేస్తోన్న పరిస్థితి. తాజాగా తమిళ స్టార్ హీరో విశాల్ ఏపీ రాజకీయాలపై స్పందించారు. ఓ ప్రముఖ వార్త ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఏపీ రాజకీయాల గురించి తనదైనశైలిలో మాట్లాడారు. ప్రజలకు మంచి చేయాలంటే కచ్చింతంగా అధికారంలో ఉండాల్సిందే అని ఆయన తెలిపారు. నేను ఎప్పుడు వైసీపీకి మద్దతిస్తున్నట్టు తెలపలేదని విశాల్ క్లారిటీ ఇచ్చారు. నాకు జగన్ మాత్రమే ఇష్టమని ఆయన తెలిపారు. నేను జగన్‌ను మాత్రమే ఇష్టపడతానని, ఆ పార్టీకి నేను ఎప్పుడు కూడా మద్దతు ప్రకటించలేదని విశాల్ చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ గురించి కూడా ఆయన స్పందించారు. పవన్ చాలా మంచి వ్యక్తి అని... కోట్ల రూపాయిల రెమ్యూనిరేషన్‌ను వదిలిపెట్టి ప్రజల కోసం ఆయన రాజకీయాల్లోకి వచ్చారని విశాల్ పేర్కొన్నారు. పవన్ అంటే ఇష్టమే కానీ ఏపీకి జగనే సీఎం అవుతారని..కావాలని కూడా నేను కోరుకుంటున్నానని ఈ తమిళ హీరో పేర్కొన్నారు. జగన్ అమలు చేసిన మంచి పనులే ఆయన్ను తిరిగి సీఎంగా నిలబెట్టేలా చేస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇక సీఎం జగన్‌పై జరిగిన రాయి దాడి గురించి కూడా విశాల్ స్పందించారు. జగన్ తండ్రి వైఎస్ఆర్ చనిపోయిన దగ్గర నుంచి కూడా ఆయన్ను చూస్తున్నామని...జగన్ ఇలాంటి వాటికి భయపడరని విశాల్ వ్యాఖ్యానించారు. ఈ ఘటన వెనుక రాజకీయ కారణాలు గురించి నేను మాట్లాడను కానీ..దీని వెనుక వేరే కారణాలు కూడా ఉండవచ్చని విశాల్ తెలిపారు. ఇలాంటి ఘటనలు జగన్ ను ఏం చేయలేవని..ఆయన ఇలాంటివి చాలానే చూశారని చెప్పారు. జగన్ రాయలసీమలో పుట్టారని ఇలాంటి వాటికి ఆయన బెదిరిపోరని విశాల్ చెప్పుకొచ్చారు. విశాల్ ఏపీ సీఎం జగన్ గురించి మాట్లాడిన మాటలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# ఏపీకి ప్రధాని మోదీ, అమిత్ షా అక్కడే కొత్త టెన్షన్..!!

ఏపీలో ఎన్నికల రాజకీయం పతాక హెూరా హెూరీగా సాగుతోంది. కూటమి, వైసీపీ మధ్య పోరు హెూరా హెూరీగా సాగుతోంది. జగన్ బస్సు యాత్రలతో పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా ప్రచారం చేస్తున్నారు. చంద్రబాబు - పవన్ కలిసి ఉమ్మడి ప్రచారం నిర్వహిస్తున్నారు. మూడు పార్టీల పొత్తు ఖరారైన తరువాత ప్రధాని మోదీ తొలి సభలో పాల్గొన్నారు. ఇప్పుడు మూడు సభల్లో ఏపీలో ప్రచారం చేసేల షెడ్యూల్ ఖరారవుతోంది. ఇదే సమయంలో కొత్త టెన్షన్ మొదలైంది. ప్రచారానికి ముఖ్య నేతలు ఏపీలో ప్రధాని మోదీ మరోసారి ఎన్నికల ప్రచారానికి రానున్నారు. ప్రధానితో పాటుగా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయాధ్యక్షుడు నడ్డా ప్రచార సభల్లో పాల్గొనేలా షెడ్యూల్ ఖరారు చేస్తున్నారు. వచ్చే నెల తొలి వారంలో ప్రధాని మోదీ మూడు లేదా నాలుగు సభల్లో పాల్గొనే అవకాశం ఉంది. హెూం శాఖ మంత్రి అమిత్ షా రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు సభల్లో పాల్గొంటారు. పార్టీ జాతీయాధ్యక్షుడు నడ్డా, యూపీ సీఎం యోగీ ప్రచార సభకు తీసుకొచ్చేలా బీజేపీ ముఖ్య నేతలు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఈ నెల 19న నామినేషన దాఖలు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ హాజరుకానున్నట్లు తెలుస్తోంది. బీజేపీ పోటీ చేసే స్థానాల్లో విశాఖ, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి, అనంతపురం కేంద్రంగా ప్రధాని మోదీ, అమిత్ షా సభలు నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నారు. ధర్మవరం, జమ్మలడుగులో జరిగే సభల్లో నడ్డా పాల్గొంటారని చెబుతున్నారు. టీడీపీ - బీజేపీ మధ్య కొన్ని సీట్ల మార్పు గురించి తుది చర్చలు జరుగుతున్నాయి. వీటి పైన స్పష్టత వచ్చిన తరువాత ప్రచార సభల తేదీ పైన నిర్ణయం తీసుకోనున్నారు. అనపర్తి సీటు తిరిగి టీడీపీకి, ఆ స్థానంలో తంబళ్ళపల్లె బీజేపీకి ఇచ్చేలా చర్చలు జరుగుతున్నాయి. రఘురామ రాజు ఉండి నుంచి అసెంబ్లీకి పోటీ చేసే అవకాశం కనిపిస్తోంది. ఇక, ప్రధాని చిలకలూరిపేటలో సభ తరువాత రాజకీయంగా భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. మారుతున్న రాజకీయం ముఖ్యమంత్రి జగన్ పైన ఎలాంటి ఘాటు విమర్శలు చేయకపోవటం టీడీపీ శ్రేణులకు రుచించటం లేదు. ఇప్పుడు ప్రధాని మరోసారి పర్యటనకు వస్తున్న వేళ అదే తరహాలో వ్యవహరిస్తారా..జగన్ పైన గురి పెడతారా అనే చర్చ మొదలైంది. అటు జగన్ సైతం ఈ నెల 25వ తేదీ నుంచి రోజుకు మూడు సభల చొప్పున ఎన్నికల ప్రచారం వేగం పెంచేందుకు నిర్ణయించారు. దీంతో..రేపటి నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అవుతున్న వేళ ఏపీ ఎన్నికల రాజకీయం ఉత్కంఠ పెంచుతోంది.

# ఏపీలో అధికారం ఆ పార్టీదే

### క్రాస్ ఓటింగ్ భయం - లేటెస్ట్ సర్వే రిపోర్ట్



**ఎంఎన్ న్యూస్, ఆంధ్రప్రదేశ్ :** రాష్ట్రంలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల ప్రచార వేడి ఉధృతమైంది. అన్ని పార్టీలు ఎన్నికల సంగ్రామంలో చావో రేవో తేల్చుకోనున్నాయి. మేమంతా సిద్ధం బస్సు యాత్ర నిర్వహిస్తోన్నారు అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి. ప్రజాగళం పేరుతో రోడ్ షోలను చేపట్టారు టీడీపీ చీఫ్ చంద్రబాబు నాయుడు. అటు పోలింగ్ గడువు సమీపిస్తోంది. రేపు నోటిఫికేషన్ వెలువడుతుంది. ఆ వెంటనే నామినేషన్ల పర్వం ఆరంభమౌతుంది. నామినేషన్లను దాఖలు చేయడానికి చివరి తేదీ ఈ నెల 25. నామినేషన్లను ఉపసంహరించుకోవడానికి 29వ తేదీ వరకు గడువు ఉంటుంది. మే 13వ తేదీన పోలింగ్. రాష్ట్రంలోని 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ నియోజకరవర్గాలకు ఒకే రోజున పోలింగ్ ప్రక్రియ పూర్తవుతుంది. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుంది. గడువు దగ్గరపడుతున్న కొద్దీ రాష్ట్రంలో సర్వేలు జోరందుకున్నాయి. రాష్ట్ర, జాతీయ స్థాయిలో అన్ని సర్వే సంస్థలు కూడా ఏపీ ఎన్నికలపై తమ సర్వేలను నిర్వహిస్తోన్నాయి. ఎప్పటికప్పుడు వాటిని విడుదల చేస్తూ వస్తోన్నాయి. అభ్యర్థుల జాబితా మొదలుకుని ప్రచార కార్యక్రమాలు, వాటికి లభిస్తోన్న జనాదరణ, ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపోటములను ప్రభావితం చేయగల అన్ని పరిణామాలను కూడా తమ సర్వే కోసం పరిగణనలోకి తీసుకుంటోన్నాయి. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో ఏ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకుంటుందనే విషయాలపై దాదాపుగా అన్ని సర్వే సంస్థలు కూడా అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వైపే మొగ్గు చూపిన విషయం తెలిసిందే. జాతీయ స్థాయి సర్వేలు సైతం ఈ విషయాన్నే ధృవీకరించాయి. జన్‌మత్, లోక్ పోల్, ఆత్మసాక్షి, పోల్ స్ట్రాటజీ వంటి సంస్థలు కూడా తమ సర్వేల్లో జనం జగన్‌కే జై కొట్టిన విషయాన్ని వెల్లడించాయి. ఈ పరిస్థితుల మధ్య- తాజాగా పొలిటికల్ క్రిటిక్.. ఏపీ రాజకీయాలపై తన సర్వేను నిర్వహించింది. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేదెవరనేది తేల్చి చెప్పింది. తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ కూటమి కట్టిన తరువాత ఈ సర్వేను చేపట్టినట్లు తెలిపిందా సంస్థ. ఈ సర్వే రిపోర్ట్ ప్రకారం చూస్తే- ఏపీలో మరోసారి వైఎస్ఆర్సీపీ అధికారంలోకి రావడం ఖాయం. ఈ ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీ 120 నుంచి 125 అసెంబ్లీ స్థానాల్లో జయకేతనాన్ని ఎగురవేస్తుంది. విజయఢంకా మోగిస్తుంది. లోక్‌సభలోనూ ఇదే ప్రభంజనం కనిపించింది. 19 నుంచి 22 లోక్‌సభ నియోజకవర్గాల్లో వైసీపీ జెండా ఎగురుతుంది. తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ కూటమికి మరోసారి పరాభవం తప్పకపోవచ్చని పొలిటికల్ క్రిటిక్ ప్రీ- పోల్ సర్వే అంచనా వేసింది. మూడు ప్రధాన పార్టీలు కలిసి కూటమి కట్టినప్పటికీ ఓటమి తప్పదని అభిప్రాయపడింది. 50 నుంచి 55 అసెంబ్లీ స్థానాలు మాత్రమే దీనికి దక్కుతాయని తేల్చి చెప్పింది. లోక్‌సభలో కూడా కూటమికి 3 నుంచి 6 స్థానాలు లభిస్తాయని పేర్కొంది. వైఎస్ఆర్సీపీకి పోల్ అయ్యే ఓట్ల శాతం 50.80 శాతం వరకు ఉంటుంది. టీడీపీ కూటమికి పడే ఓట్ల శాతం 47.50 శాతం. ఇతరులకు 1.70 శాతం వరకు ఓట్లు పోల్ అవ్వొచ్చు. ఇందులో మహిళల ఓట్ల శాతం వైఎస్ఆర్పీకి అధికంగా ఉంటుందని పేర్కొంది. నరసాపురం, విశాఖపట్నం లోక్‌సభ స్థానాల్లో వైఎస్ఆర్సీపీకి క్రాస్ ఓటింగ్ ఉంటుందని పొలిటికల్ క్రిటిక్ అంచనా వేసింది. ఈ రెండు లోక్‌సభ స్థానాలు కూడా వైఎస్ఆర్సీపీ వైపే మొగ్గు చూపినప్పటికీ- వీటి పరిధిలోని అసెంబ్లీ స్థానాలను మాత్రం మెజారిటీ సంఖ్యలో కోల్పోయే అవకాశం ఉందని పేర్కొంది. ఈ రెండు చోట్ల తప్ప మిగిలిన అన్ని లోక్‌సభ స్థానాల్లో వైసీపీ ఆధిపత్యం కనిపిస్తుంది.




# ధర్మం కోసం హరిహర వీరమల్లు యుద్ధం త్వరలో..






## శ్రీరామనవమి సర్ప్రైజ్!!

దేశవ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరుగుతున్న వేళ, శ్రీరామనవమి సందర్భంగా పవన్ కళ్యాణ్ అభిమానులకు సర్ప్రైజ్ గిఫ్ట్ ఇచ్చారు హరిహర వీరమల్లు చిత్ర యూనిట్. ఎంతో ప్రతిష్టాత్మకంగా క్రిష్ దర్శకత్వంలో పాన్ ఇండియా సినిమాగా నిర్మితమవుతున్న పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు సినిమా కు సంబంధించి పోస్టర్ నేడు రిలీజ్ చేసి సినిమాపై బోలెడన్ని అంచనాలను పెంచారు చిత్ర యూనిట్. హరిహర వీరమల్లు .. పవన్ కళ్యాణ్ అభిమానుల సంబరాలు ఈ సినిమాకు సంబంధించిన గ్లింప్స్ ఇప్పటికే అభిమానులను సంబరాల్లో ముంచుతున్నాయి, ఇక హరిహర వీరమల్లు సినిమాకు సంబంధించిన టీజర్ త్వరలోనే రిలీజ్ చేయనున్నట్లు కూడా గుడ్ న్యూస్ చెప్పింది చిత్ర యూనిట్. అయితే హరిహర వీరమల్లు సినిమా షూటింగ్ మొదలుపెట్టిన తర్వాత పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారంలో బిజీ కావడంతో మధ్యలో కొంత బ్రేక్ తర్వాత చిత్ర నిర్మాణం జరుగుతూ వచ్చింది. పవన్ కళ్యాణ్ పవర్ ఫుల్ పోస్టర్ రిలీజ్ చేసిన చిత్ర యూనిట్ మూడేళ్లు పూర్తయినా సినిమా షూట్ పూర్తి కాకపోవడంతో ఈ సినిమా ఎప్పుడు వస్తుందో అని పవన్ అభిమానులు నిరాశలో మునిగిపోయారు. ఇక ఇదే సమయంలో చిత్ర యూనిట్ హరిహర వీరమల్ల సినిమా త్వరలోనే ఉందని, అప్డేట్స్ వస్తాయని, గ్రాఫిక్ వర్క్స్ జరుగుతున్నాయని చెబుతూ ఒక ట్వీట్ చేసింది. తాజాగా పోస్టర్ ను రిలీజ్ చేసి పవన్ కళ్యాణ్ అభిమానులకు శ్రీరామనవమి రోజు బహుమతి నిచ్చింది. ధర్మం కోసం యుద్ధం త్వరలో శ్రీరామనవమి శుభాకాంక్షలు చెబుతూ రిలీజ్ చేసిన పోస్టర్లో కత్తి పట్టుకుని పవన్ కళ్యాణ్ పవర్ ఫుల్ లుక్స్ తో సూటిగా చూస్తున్నట్టు కనిపిస్తుంది. దీనిపైన మీ ముందుకు ధర్మం కోసం యుద్ధం త్వరలో అంటూ హరిహర వీరమల్లు గా కనిపించబోతున్నాడు అంటూ ట్వీట్ చేసింది. త్వరలోనే టీజర్ రిలీజ్ శ్రీరామనవమి శుభాకాంక్షలతో జైశ్రీరామ్ అంటూ పవన్ కళ్యాణ్ పోస్టర్ ను రిలీజ్ చేసి, త్వరలోనే టీజర్ ఉందని ప్రకటించారు. ఇక పవన్ కళ్యాణ్ నటిస్తున్న హరిహర వీరమల్లు సినిమా తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ, మలయాళం భాషలలో పాన్ ఇండియా సినిమాగా ముందుకు రాబోతుంది.

# ఐటం సాంగ్‌లో సాయి పల్లవి



హీరోయిన్ సాయి పల్లవి ఇటీవల తరచూ వార్తల్లో నిలుస్తున్నారు. నాగ చైతన్యతో లవ్ స్టోరి , రానాతో విరాట పర్వం సినిమాల తరువాత సాయి పల్లవి మళ్లీ తెలుగు సినిమాల్లో కనిపించింది లేదు.తెలుగు ఇండస్ట్రీలో సాయి పల్లవికి సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది.మళయాళ సినిమా ప్రేమమ్ సినిమాతో హీరోయిన్‌గా పరిచియమైన సాయి పల్లవి , శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించిన ఫిదా సినిమాతో తెలుగు ఇండస్ట్రీలో అడుగుపెట్టింది. చేసింది తక్కువ సినిమాలే అయిన సాయి పల్లవి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ఇక సాయి పల్లవి తన స్టెప్పులు అభిమానులతో ఈలలు వేయించిన ఘటనలు చాలానే ఉన్నాయి. తెలుగు, తమిళ, కేరళ భాషల్లో సినిమాలు చేస్తూ మోస్ట్ టాలెంటెడ్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. సాయి పల్లవి ఓ పట్టాన సినిమా ఓకే చేయదు. కథ నచ్చి అందులో తన పాత్రకు ప్రాధాన్యత ఉంటే తప్పిస్తే ఆ సినిమాకు సాయి పల్లవి గ్రీన్ సిగ్నల్ ఇవ్వదనే టాక్ ఇండస్ట్రీలో ఉంది. తాజాగా సాయి పల్లవికి సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సాయి పల్లవి కాలేజ్ చదువుకునే రోజుల్లో డ్యాన్స్ వీడియో ఒకటి ఇప్పుడు వైరల్ అవుతోంది. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కత్రినా కైఫ్ తన డ్యాన్స్‌తో యూత్‌ను ఉర్రుతలుగించిన 'షీలా కీ జవానీ సాంగ్'కు సాయిపల్లవి ఊర మాస్ డాన్స్ చేసింది. సాయి పల్లవి డ్యాన్స్‌కు నెటిజన్లు ఫిదా అవుతున్నారు.ఎలాంటి కఠినమైన స్టెప్ అయినా అలవోకగా చేసే సాయిపల్లవి టాలెంట్‌ను ఎంత మెచ్చుకున్నా తక్కువేనని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. సాయి పల్లవి కెరీర్ విషయానికి వస్తే నాగ చైతన్య, చందు మొండేటి కాంబినేషన్‌లో వస్తోన్న తాండెల్ మూవీలో హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాతో పాటు బాలీవుడ్‌లో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న 'రామాయణం' ప్రాజెక్ట్‌లో సీత పాత్రలో సాయి పల్లవి ని ఎంపిక చేసినట్టు వార్తలు వస్తున్నాయి. ఇక ఈ ఏడాది సాయి పల్లవి బాలీవుడ్‌లో ఎంట్రీ ఇవ్వడానికి రెడీ అవుతుంది. బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ తనయుడు జునైద్ ఖాన్ హీరోగా ఎంట్రీ ఇస్తున్న సినిమాలో సాయి పల్లవి హీరోయిన్‌గా నటిస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జపాన్‌లో శరవేగంగా జరుగుతుంది.

# తంగళన్ గెటప్ కోసం చియాన్ కష్టం



2024లో మోస్ట్ అవైటెడ్ చిత్రాల్లో కల్కి, గేమ్ ఛేంజర్ లతో పాటు తమిళం నుంచి విక్రమ్ తంగలాన్, సూర్య కంగువ కూడా ఉన్నాయి. ముఖ్యంగా ఈ సినిమాల ప్రమోషనల్ వీడియోలు సర్వత్రా ఉత్కంఠ పెంచుతున్నాయి. ఇక చియాన్ విక్రమ్ తంగళన్ తొలి నుంచి జనాల్లో హాట్ టాపిక్ గా మారింది. తంగళన్ త్వరలో రిలీజ్ కానున్న సందర్భంగా ప్రచారం ఇటీవల ఊపందుకుంది. తాజాగా చియాన్ విక్రమ్ పుట్టినరోజును పురస్కరించుకుని చిత్రబృందం ఒక ప్రత్యేక వీడియోని షేర్ చేయగా అది వైరల్ గా మారింది. ఈ వీడియోలో విక్రమ్ తన పాత్ర తాలూకా హావభావాలు, వేషధారణ కోసం ఎంతగా శ్రమిస్తారో ఎంతగా అంకితభావం ప్రదర్శిస్తారో అవగతమవుతోంది. అతడి వేషం.. భాష.. ఆహార్యం, కాస్ట్యూమ్స్.. మేకప్ ఇలా ప్రతిదీ అన్నిరకాలు గా ఆశ్చర్యపరుస్తోంది. పా రంజిత్ తెరకెక్కిస్తున్న ఈ సినిమా విక్రమ్ కెరీర్ లో మరో కలికితురాయి కానుందన్న నమ్మకాన్ని తాజా వీడియో పెంచుతోంది. నిజఘటనల ఆధారంగా ఒక చారిత్రక సాహస కథను అందించాలనే లక్ష్యంతో జియో స్టూడియోస్- స్టూడియో గ్రీన్ సంస్థలు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. తాజా వీడియో అభిమానుల్లోకి దూసుకెళ్లింది. విక్రమ్ సర్ కి గ్రాండ్ ట్రిబ్యూట్ ఇది అని దర్శకుడు అన్నారు. విక్రమ్, పార్వతి తిరువోతు, మాళవిక మోహనన్ ఇందులో కథానాయికలు. పశుపతి, హరి కృష్ణన్, డేనియల్ కాల్టాగిరోన్, ప్రీతి కరణ్, వెట్టై ముత్తుకుమార్ తదితరులు నటించారు. శ్రీమతి జ్యోతి దేశ్‌పాండే - పా రంజిత్ - జ్ఞానవేల్‌రాజా సంయుక్తంగా ఈ భారీ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో తంగలన్ అతి త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కానుంది.

# బాలయ్య సినిమాలో డబ్బా రాణి!



నటసింహ బాలకృష్ణ కథానాయకుడిగా 109వ చిత్రం బాబి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. బాలయ్య మాస్ ఇమేజ్ కి ...బాబి మాస్ కంటెంట్ తోడవ్వడంతో అంచనాలు పీక్స్‌కి చేరుతున్నాయి. ఇద్దరు అభి మానుల్ని దృష్టిలో పెట్టుకుని చేస్తోన్న పక్కా మాస్ ఎంటర్ టైనర్. చిరంజీవికి వాల్తేరు వీరయ్యతో బాబి ఎలాంటి హిట్ ఇచ్చాడో బాలయ్యకి అలాంటి హిట్ ఇవ్వబోతున్నాడనే అంచనాలు భారీగానే ఉన్నాయి. మరి ఇలాంటి కాంబినేషన్ సెట్ అయినప్పుడు మాంచి పెప్పీ ఐటమ్ సాంగ్ లేకపోతే ఎలా? అలాంటి పాట లేకుండా సినిమా ఉంటుందా? అని అభిమానులు అనుకోరు. అందుకే వాళ్ల కోసం అందిరిపోయే ఐటం పాట ఒకటి ఉన్నట్లు తెలుస్తోంది. ఐటం గాళ్ ఎవరు? అన్నది ఇంకా ఫైనల్ కాలేదు గానీ..ఆ ఐటం పాటలో కనిపించే నటి పాత్ర పేరు మాత్రం డబ్బా రాణి అట.. కుర్రాళ్లకు మతిచెడే రేంజ్‌లో ఈమాస్ పాట పునకాలు తెప్పిస్తుందని చిత్ర వర్గాల నుంచి లీకులందుతున్నాయి. ఇంకా ఇందులో హీరోయిన్ ఎవరు అన్నది కన్ఫమ్ కాలేదు. అలాగే ఐటం భామ కూడా ఫైనల్ కాలేదు. ఆ భామ ఎవరైనా మాస్ బీట్ మాత్రం అందిరిపోతుందని తెలుస్తోంది. బాబి అలాంటి మాస్ సాంగ్లని డిజైన్ చేయడంలో ఎక్స్ పర్ట్ అని చెప్పాల్సిన పనిలేదు. ఇప్పటివరకూ ఆయన తెరకెక్కించిన సినిమాలన్నింటిలోనే ఐటం పాటలు మంచి సక్సెస్ అయ్యాయి. వాటితో అందులో నటించిన భామలకు మంచి గుర్తింపు వచ్చింది. మరి బాలయ్య 109 లో ఐటం భామ ఎవరవుతుందో చూడాలి. అతి త్వరలోనే ఆ విషయం తెలిసే అవకాశం ఉంది. ఇప్పటికే కొద్ది భాగం షూటింగ్ పూర్తయింది. ప్రస్తుతం ఏపీలో ఎన్నికల నేపథ్యంలో షూటింగ్ కి బ్రేక్ పడింది. బాలయ్య ఎన్నికల ప్రచారంలో ఉండటంతో పాటు, బయట తీవ్రమైన ఎండలు వీస్తుండటంతో ఎలాంటి షూటింగ్ చేయలేదు. మళ్లీ జూన్ లో బాలయ్య తిరిగొచ్చిన తర్వాత సెట్స్ కి వెళ్లే అవకాశం ఉంది. ఈ సినిమా తర్వాత బాబి మరోసారి సీనియర్ హీరోనే డైరెక్ట్ చేసే అవకాశం ఉందని వినిపిస్తుంది. ఈ లిస్ట్ లో నాగార్జున..వెంకటేష్ పేర్లు వినిపిస్తున్నాయి. ఇంతవరకూ నాగార్జునతో బాబి సినిమా చేయని సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ముందుగా ఆయనతోనే ముందుకెళ్లే అవకాశం ఉంది.

# లవ్‌లీ మెగా కపుల్ మూగ భాష




మెగాస్టార్ చిరంజీవి వారసుడు మెగాపవర్‌స్టార్ రామ్ చరణ్ ఎంతగా ఎదిగినా అంతగా ఒదిగి ఉండేవాడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. స్నేహితురా లు ఉపాసనను పెళ్లాడి ఇటీవలే ఓ బిడ్డకు జన్మనిచ్చారు. క్లిన్ కారా ఈ అద్భుతమైన జంట వారసురాలు. చరణ్ ఎల్లపుడూ ఆదర్శనీయమైన భర్తగా, ఫ్యామిలీమ్యాన్ గాను గుర్తింపు తెచ్చుకున్నాడు. చరణ్- ఉపాసన దంపతుల అన్యోన్యత అన్నివేళలా చర్చనీయాంశమే. అభిమానులు ఆ ఇద్దరి ఫోటోలు - వీడియోలను షేర్ చేస్తూ తమ అభిమానాన్ని చాటుకుంటారు. ఈసారి కూడా అలాంటి ఒక అందమైన వీడియో అంతర్జాలంలో వైరల్‌గా మారింది. ఈ వీడియోలో మెగా లవ్ లీ కపుల్ మూగభాషలు అందరినీ ఆకట్టుకుంటున్నా యి. ఒకరికొకరు దూరంగా ఉన్న ఈ జంట కేవలం హావభావాలతోనే కమ్యూనికేట్ చేస్తున్న వీడియో నిజంగా క్యూట్ గా లవ్ లీగా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ వీడియో అంతర్జాలంలో వైరల్‌గా షేర్ అవుతోంది. ఇది ఇటీవల చెన్నై వేల్స్ యూనివర్శిటీ లో డాక్టరేట్ అందుకున్నప్పటి వీడియో. చరణ్ పూర్తిగా వర్శిటీ డాక్టరేట్ అందుకునే క్రమంలో విభిన్నమైన అవతార్ లో కనిపిస్తున్నారు. వేదికపై కూచుని తననే గమనిస్తున్న తన భార్య ఉపాసనతో మూగ భాషల్లోనే కమ్యూనికేట్ చేస్తూ లవబుల్ గా కనిపించారు. ఉపాసన ఏదో గుసగుసగా చెబుతుంటే ఆ భాష తనొక్కడికే అర్థమైనట్టుగా చరణ్ ఎంత బాగా కమ్యూనికేట్ చేసారో ఈ వీడియో చూస్తేనే అర్థమవుతోంది. అలి మూగ భాష మగనికే ఎరుక అంటారు ఇందుకే. ఇప్పుడు ఈ వీడియో అభిమానుల్లో వైరల్‌గా మారుతోంది. చరణ్ ప్రతి అడుగులో ఉపాసన ఉన్నారు. అతడి ఫ్యాషన్ సెన్స్, ఎంపికల విషయంలోను ఉపాసన కమాండ్ ఉందన్న చర్చా సాగుతోంది. ముఖ్యంగా శంకర్‌తో గేమ్ ఛేంజర్ కోసం కఠోరంగా శ్రమిస్తున్న రామ్ చరణ్‌కి అన్ని విషయాల్లో ఉపాసన అండగా నిలుస్తున్నారు. ఇక కుటుంబానికి సమయం కేటాయించడం కోసం చరణ్ రాజీ లేని ప్లానింగ్, ఉపాసనతో అనన్యోన్యత.. కపుల్ గోల్స్.. అన్నివేళలా అభిమానుల్లో స్ఫూర్తిని నింపుతున్నాయి.

# రాబిన్ హుడ్ వేటకు డేట్ సెట్టయ్యింది!

యువ హీరో నితిన్ ఈసారి ఎలాగైనా రాబిన్ హుడ్ సినిమాతో బాక్సాఫీస్ వద్ద మంచి సక్సెస్ అందుకోవాలని సిద్ధమవుతున్నాడు. తనకు ఇదివరకే మంచి సక్సెస్ అందించిన దర్శకుడు వెంకీ కుడుముల ఈసారి సరికొత్త స్టైల్ తో నితిన్ చూపించబోతున్నట్లుగా అర్థమవుతుంది. వీరి కాంబినేషన్ లో ఇంతకుముందు వచ్చిన భీష్మ సినిమా ఎలాంటి విజయాన్ని అందుకుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అయితే ఈసారి దర్శకుడు కమర్షియల్ ఎలిమెంట్స్ లోనే మంచి హై వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలను కూడా చూపిం చబోతున్నట్లుగా తెలుస్తోంది. రాబిన్ హుడ్ సినిమాలో నితిన్ లుక్కుతోనే మెస్మరైజ్ చేస్తున్నాడు. గతంలో ఎప్పుడూ లేనంత హై స్టైలిష్ యాక్షన్ తో కనిపించబొతున్నట్లు అర్థమవుతుంది. ఇక ఈ సినిమా ఎప్పుడు విడుదలవుతుంది అనే విషయంలో చాలా రకాల గాసిప్స్ వైరల్ గా మారాయి. అయితే మొత్తానికి విడుదల డేట్ విషయంలో నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ ఒక అఫీషియల్ పోస్టర్ ద్వారా క్లారిటీ ఇచ్చింది. రాబిన్ హుడ్ సినిమాను డిసెంబర్ 20వ తేదీన గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నట్లుగా తెలియజేశారు. ఇక పోస్టర్ లో కూడా నితిన్ క్యాప్‌తో స్టైలిష్ బైక్‌పై సీరియస్‌గా కూర్చు న్న విధానం కూడా ఎంతగానో ఎట్రాక్ట్ చేస్తోంది. ఈ సినిమాలో అతను పవర్ఫుల్ హీరోగా కనిపిస్తాడని సమాచారం. ఇక కథలో ఒక మంచి సందేశం కూడా హైలెట్ కాబోతున్నట్లుగా తెలుస్తోంది. దర్శకుడు వెంకీ కుడుముల ఎలాంటి సినిమా చేసిన కూ డా అందులో మంచి ఎంటర్టైన్మెంట్ కూడా ఉండేలా చూసుకుంటాడు. అతని మొదటి సినిమా చలో కామెడీ డ్రామాగా వచ్చి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇక నితిన్ తో చేసిన భీష్మలో వ్యవసాయానికి సంబంధించి న అంశంతో పాటు కామెడీ సీన్స్ కూడా హైలెట్ అయ్యాయి. ఇక ఈసారి రాబిన్ హుడ్ సినిమాలో మరో మంచి కథాంశంను హైలెట్ చేస్తూనే తనదైన శైలిలో ఎంటర్టైన్మెంట్ కూడా ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు సమాచారం. ఇక ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ చాలా గ్రాండ్ గా నిర్మిస్తోంది. ఇప్పటికే సగానికి పైగా సినిమా షూటింగ్ పూర్తయింది. రీసెంట్ హీరో నితిన్ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన టైటిల్ గ్లింప్స్ కూడా అట్రాక్ట్ చేసింది. ఇక ఈ సినిమాలో రాజేంద్రప్రసాద్ వెన్నెల కిషోర్ లాంటి వారు కూడా ముఖ్యమైన పాత్రలలో కనిపించబోతున్నారు.

# ఐపీఎల్, ఎండలు, ఎన్నికలు...
# వాయిదాల పర్వం



టాలీవుడ్‌కు సమ్మర్ సీజన్ అనేది అతి పెద్ద సీజన్ అనడంలో సందేహం లేదు. మంచి సినిమాలు పడితే వెయ్యి కోట్లకు పైగా ఈ సమ్మర్ సీజన్ లో వసూళ్లు నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయి. కానీ 2024 సమ్మర్ సీజన్ మొత్తం కూడా బూడిదలో పోసిన పన్నీరు మాదిరిగా వృదా అవుతుంది. ఈ సమ్మర్ సీజన్ ఫ్యామిలీ స్టార్ సినిమాతో ఆరంభం అయ్యింది. ఆ సినిమా నిరాశ పరిచింది. టిల్లు స్క్వేర్ సినిమా వచ్చి మెప్పించింది.. ఆ తర్వాత వచ్చిన సినిమాలు, అంతకు ముందు వచ్చిన సినిమాలు ఏవీ కూడా పెద్దగా ఆకట్టుకోలేదు. ప్రేక్షకులు థియేటర్లకు రాకుండా ఎండలు, ఐపీఎల్ మరియు ఎన్నికలు అడ్డు పడుతున్నాయి. అందుకే సినిమా ఇండస్ట్రీ లో కూడా కాస్త స్థబ్దత ఏర్పడింది. ఇలాంటి సమయంలో సినిమాను విడుదల చేసి నష్టపోవడం కంటే ఇంకెప్పుడు అయినా విడుదల చేసుకోవడం మంచిది అనే అభిప్రాయం ను చాలా మంది నిర్మాతలు వ్యక్తం చేస్తున్నారు. ఈనెలలో విడుదల అవ్వాల్సిన నవదీప్ 'లవ్ మౌళి' మరియు శశివదనే సినిమాలను వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. వచ్చే నెలలో కూడా పెద్ద సినిమాలు లేవు. ప్రభాస్ ప్రాజెక్ట్ కే 'కల్కి' ని ఇప్పటికే వాయిదా వేయడం జరిగింది. మొత్తానికి ఐపీఎల్, ఎండలు, ఎన్నికల వల్ల పదుల సంఖ్యలో సినిమాలు వాయిదాల పర్వం కొనసాగుతున్నాయి. ముందు ముందు ఒకే సారి పెద్ద, చిన్న సినిమాలు బాక్సాఫీస్ వద్ద క్యూ కట్టే అవకాశాలు ఉన్నాయి అనిపిస్తుంది. అలా అయినా ఇబ్బందే. జులై నుంచి సినిమాల జాతర మొదలయ్యే అవకాశం ఉంది.

# ఫేమస్ ఫిలిం క్రిటిక్ మృతి!

ప్రముఖ సోషల్ మీడియా ఇన్ ఫ్లూయన్సర్-యూట్యూబర్ అబ్రదీప్ సాహా అలియాస్ యాంగ్రీ రాంట్ మెన్ కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్న ఆయన మంగళవారం రాత్రి తుది శ్వాస విడిచారు. సోషల్ మీడియాలో ఆయనకు అసాధారణమై ఫాలోయింగ్ ఉంది. నిత్యం సమాజంలో రోజూ జరిగే వివిధ అంశాలపై తనదైన శైలిలో వీడియోలు చేస్తూ ఎంతో ఫేమస్ అయ్యారు. దీంతో అతికొద్ది కాలంలో మంచి క్రేజ్ దక్కించుకున్నాడు. కర్ణాటకకు చెందిన అబ్రదీప్ సాహ రాంట్ మ్యాన్ అనే సోషల్ మీడియాతో బాగా పేరు తెచ్చుకున్నాడు. తొలుత కేజీఎఫ్ సినిమా రివ్యూతో వెలుగులోకి వచ్చారు. రొటీన్ కి భిన్నమైన ఎక్స్ ప్రెషన్స్ తో రివ్యూలు ఇవ్వడం ఇతని ప్రత్యేకత. అవేశంతో, కోపంగా ఎక్స్ప్రెషన్స్ పెడుతూ ఫన్నీగా రివ్యూలు ఇచ్చేవాడు. సినిమాలతో పాటు క్రికెట్..ఫుట్ బాల్.. పాలిటిక్స్ ఇలా ప్రతీ అంశాన్ని టచ్ చేసారు. సూటిగా సుత్తి లేకుండా ముఖం మీద కొట్టినట్లే అతడి రివ్యూలు ఉండేవి. అందుకే అంత పాపులర్ అయ్యాడు. తాజాగా అతని మరణంతో సోషల్ మీడియా మూగబోయింది. కుటుంబ సభ్యులు కన్నీమున్నీరుగా విలపిస్తున్నారు. అబ్రదీప్ మృతి పట్ల అంతా సంతాపం ప్రకటిస్తున్నా రు. చాలా మంది సెలబ్రిటీలు కూడా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నారు. మరోసారి నేషనల్ వైడ్ నెంబర్1 స్థానంలో యాంగ్రీ రాంట్ మ్యాన్ పేరు ట్రెండింగ్ అవుతోంది. మృతికి గల కారణాల్లోకి వెళ్తే.. ఓపెన్ హార్ట్ సర్జరీ కోసం బెంగుళూరులోని ఓ ఆసుపత్రిలో చేరిన అబ్రదీప్ నెల రోజులుగా అక్కడే చికిత్స పొందుతున్నాడు. ఈ క్రమంలో కోలుకుంటున్నాడని కూడా వార్తలొచ్చాయి. కానీ మల్టీ ఆర్గాన్స్ ఫెయిల్యూర్ కారణంగా మృత్యువుతో పోరాడి మరణించినట్లు కన్నడ పత్రికల్లో వార్తలొచ్చాయి. అయితే అబ్రదీప్ కి ఆర్థిక సమస్యలున్నట్లు కూడా ఈ సందర్భంగా వెలుగులోకి వస్తోంది.

# హనుమంతుడు లేని.. రామాలయం!



**ఎంఎన్ న్యూస్, కడప :**
శ్రీరాముడు యావత్ ప్రపంచానికికే దార్శనికుడు. కుటుంబం, పరిపాలనా దక్షత, సంసారం, జీవన విధానం, పితృవాఖ్యపరిపాలన ఇలా అనేక గుణ గణాలకు ఆదర్శమూర్తిగా నిలిచారు. అయితే మనకు శ్రీరాముడు అనగానే గుర్తుకు వచ్చేది రెండే దేవాలయాలు. ఒకటి తెలంగాణ భద్రాద్రి జిల్లాలోని భద్రాచలం, మరొకటి కడపజిల్లాలోని ఒంటిమిట్ట. ఈ రెండు ఆలయాలు పురాణ ప్రాశస్త్యాన్ని పొంది ఉన్నాయి. ఒకటి తానిషా ప్రభువుల కాలంలో రామదాసు నిర్మించినది అయితే మరొకటి త్రేతాయుగంలో జాంబవంతుడి కాలంలో ప్రతిష్ఠించినది. ఒంటిమిట్ట దేవాలయానికి చాలా విశిష్టతలు ఉన్నాయి. ఇక్కడ మూడు ప్రధాన ద్వారాలు మాత్రమే ఉంటాయి. ప్రధాన గాలిగోపురానికి ఉత్తర, దక్షిణంవైపు మాత్రమే గాలిగోపురాలు ఉండటం ప్రత్యేకత. ఇవి కూడా ప్రధాన గోపురానికి కంటే చిన్నవిగా ఉంటాయి. ఈ రామాలయంలో నవమి రోజు కాకుండా పౌర్ణమి రోజున సీతాదేవి సమేత కోదండ రామస్వామికి కళ్యాణ మహెూత్సవాన్ని నిర్వహిస్తారు. అదికూడా పండువెన్నెల్లో ఆరుబయట కళ్యాణాన్ని నిర్వహించడం అనాదిగా వస్తున్న సాంప్రదాయం. ప్రస్తుతం ఈ ఆలయం టీటీడీ ఆధీనంలో ఉంది. ప్రతి ఏటా వీరే ఇక్కడి ఉత్సవాలను అంగరంగవైభవంగా, వైఖానస శాస్త్రం ప్రకారం అన్ని కైంకర్యాలను నిర్వహిస్తారు.

**హనుమంతుడు లేని రామాలయం..**
కడపజిల్లా ఒంటిమిట్టలో ఉంటే కోదండరామాలయంలో హనుమంతుడు ఎక్కడా కనిపించడు. ఒకే శిలలో సీతా,రామ,లక్ష్మణుల ప్రతిమలు చెక్కబడి ఉన్నాయి. అప్పుడు మృకండు మహర్షి, శృంగి మహర్షి రాముని ప్రార్థించడంతో దుష్టశిక్షణ కోసం, ఆ స్వామి సీతా లక్ష్మణ సమేతుడై అంబుల పొది, పిడిబాకు, కోదండం, పట్టుకుని ఈ ప్రాంతానికి వచ్చి యాగ రక్షణ చేశాడని పురాణం చెబుతుంది. ఈ విగ్రహాన్ని త్రేతాయుగంలో జాంబవంతుడు ప్రతిష్టించినదిగా చెబుతారు. అప్పుడు వనవాస సమయంలో శ్రీరామునికి ఇంకా హనుమంతుడు పరిచయం ఏర్పడలేని కారణంగా ఇక్కడ ఆంజనేయుడి ప్రస్థావన లేదని పురాణ ప్రతీతి. మనకు రామాయణం ప్రకారం కిష్కిందకాండలో హనుమంతుడికి శ్రీరామునికి మధ్య మైత్రి ఏర్పడినట్లు తెలుస్తోంది. అలాగే అరణ్యకాండలో చెప్పిన విధంగా శ్రీరాముడు, సీతాదేవి, లక్ష్మణునితో ఈ స్థలంలో సేదతీరినట్లు ఇక్కడి స్థల పురాణం చెబుతోంది. లక్ష్మణునికి దాహం వేసిన సందర్భంగా బాణాలను భూమిపై సందించి నీటిని తీసిన ప్రాంతమే లక్ష్మణ కోనేరుగా నేటికీ ఉందని చెబుతారు ఆలయ పండితులు.

**ఒంటిమిట్ట - ఏకశిలానగరం..**
ఒంటుడు మిట్టడు అనే ఇద్దరు దొంగలు గ్రామంలో దొంగతనాలకు పాల్పడి ఈ కొండపై సేదతీరే సమయంలో శ్రీరాముడు వారికి స్వప్నంలో కనిపించినట్లు పురాణాలు చెబుతున్నా యి. ముఖ్యంగా ఈ ఆలయానికి ఆ పేరు రావడానికి కారణం ఒంటుడు, మిట్టడు అనే ఇద్దరు దొంగలు ఈ ఆలయాన్ని నిర్మించారు. అందుకే వారి పేరు మీదుగా ఒంటిమిట్ట అనే పేరు వచ్చింది. అదేవిధంగా ఈ ప్రాంతాన్ని ఏకశిలానగరం అని కూడా అంటారు. సీతాదేవి, రాముడు, లక్ష్మణ ప్రతిమలను ఒకే రాతిలో చెక్కబడి ఉండటమే ఈ పేరు రావడానికి కారణం. అందుకే దీనికి మోనోలిథిక్ సిటీ అని పేరు వచ్చింది.

## జూన్ 1నుంచి నైపుణ్యశిక్షణ

**ఎంఎన్ న్యూస్, కేయూ క్యాంపస్ :**
కాకతీయ విశ్వవిద్యాలయం సెంట్రల్ ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్ ఆధ్వర్యంలో జూన్ 1నుంచి 40రోజులపాటు స్పోకెన్ ఇంగ్లీష్, భావవ్యక్తికర నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు సంచాలకులు మేఘనారావు తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు, గృహిణులు, నిరుద్యోగులు, చిరుఉద్యోగులు, నాన్‌టీచింగ్ ఉద్యోగులు పేర్లు నమోదు చేసుకోవచ్చని ఆమె సూచించారు. దీని కోసం విశ్వవిద్యాలయం విద్యార్థులకు రూ.వేయి, ఇతరులకు 1500రూపాయల చొప్పున ఫీజు ఉంటుందని చెప్పారు. ఆసక్తి ఉన్న వారు మే 20నాటికి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.మరిన్నీ వివరాలకు కాకతీయ యూనివర్సిటీ వెబ్‌సైట్‌ను చూడాలన్నారు.

## దూరవిద్య డిగ్రీ తరగతులకు హాజరుకావాలి

- దూరవిద్యకేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ రామచంద్రం

**ఎంఎన్ న్యూస్, కేయూ క్యాంపస్ :**
కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్యకేంద్రం నిర్వహిస్తున్న డిగ్రీ మొదటి సెమిస్టర్ కాంటాక్ట్ తరగతులకు విద్యార్థులు హాజరుకావాలని దూరవిద్య కేంద్రం సంచాలకులు ఆచార్య వి.రామచంద్రం తెలిపారు. ఈనెల 28వ తేదీన, మే 5న, మే11,12,19,26,27,28,29,30వ తేదీలలో ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు విశ్వవిద్యాలయ పరిధిలోని కళాశాలల్లో జరుగుతాయని విద్యార్థులు సమీపంలోని కళాశాలల్లో తరగతులకు హాజరుకావచ్చని సూచించారు.

**బీఎల్ఐసీ కాంటాక్ట్ కౌన్సిలింగ్ తరగతులు**
దూరవిద్య కేంద్రం బ్యాచిలర్ ఆఫ్ లైబ్రరీ ఇన్‌ఫార్మేషన్ సైన్స్ (బీఎల్ఐసీ) మొదటి సెమిస్టర్ కాంటాక్ట్ కౌన్సిలింగ్ తరగతులు కూడా ఈనెల 21,28,29,30, మే 5,6,7,8,9 తేదీల్లో ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు కేయూ దూరవిద్యకేంద్రం సెమినార్ హాల్‌లో ఉంటాయని ఆచార్య రామచంద్రం తెలిపారు.

## బీఆర్ఎస్‌కు మందపల్లి సొసైటి చైర్మన్ రాజీనామా

**ఎంఎన్ న్యూస్, దుగ్గొండి :**
దుగ్గొండి మండలం మందపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) చైర్మన్ గుడిపల్లి శ్రీనివాస్‌రెడ్డి బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి తన రాజీనామా లేఖ పంపించారు. గ్రామ, మండల బీఆర్ఎస్ నాయకుడు సమన్వయం లేకుండా వ్యవహారిస్తూ పార్టీకి నష్టం చూస్తున్నారన్నారు. పార్టీలో తనకు ప్రొటోకాల్ ఇవ్వడం లేదని ఆ లేఖలో పేర్కొన్నారు.

## పేదలకు ఉచితంగా పది గ్యాస్ సిలిండర్లు

**ఎంఎన్ న్యూస్, కలకత్తా :**
లోక్‌సభ ఎన్నికల వేళ తృణమూల్ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను విడుదల చేసింది. కోల్‌కత్తాలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ పార్టీ ముఖ్యనేతలు ఇండియా కూటమిలో భాగంగా పలు ప్రజాసంక్షేమ హామీలతో మేనిఫెస్టో విడుదల చేశారు. కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ప్రతి పేదకుటుంబానికి ఏటా 10 గ్యాస్ సిలిండర్లు, 5కిలోల బియ్యం ఉచితంగా ఇస్తానని పేర్కొన్నారు.

## రాబోయే 20ఏళ్లు రాహుల్‌గాంధీనే ప్రధాని

- సీఎం రేవంత్‌రెడ్డి

**ఎంఎన్ న్యూస్, హైదరాబాద్ :**
బ్యాలెట్ పేపర్లతో ఎన్నికలంటే ప్రధాని నరేంద్ర మోడీ భయపడుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈవీఎంలపై విపక్షాలతో పాటు ప్రజలకు నమ్మకం పోయిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా పోలింగ్‌కు బ్యాలెట్ పేపర్ ఉపయోగిస్తున్నారన్నారు. కేరళలోని వయనాడ్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ గత 10ఏళ్లుగా వారణాసీ ఎంపీ దేశానికి ప్రధానిగా ఉన్నారు. రాబోయే 20ఏళ్లు వయనాడ్ ఎంపీ, ప్రధానిగా రాహుల్‌గాంధీ ఉంటారని ఆయన అభిప్రాయపడ్డారు.

## పలు జిల్లాలో వర్షాలు

- వాతావరణ కేంద్రం

**ఎంఎన్ న్యూస్, హైదరాబాద్ :**
రాగల మూడుగంటల్లో తెలంగాణలోని పలు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణకేంద్రం తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, మల్కాజీగిరి, వికారాబాద్, మహబూబాబాద్, భద్రాద్రి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడుతాయని పేర్కొంది. అటు హైదరాబాద్ నగరంలోని పలు చోట్ల చిరుజల్లులు కురువడంతో వాతావరణం చల్లబడింది.



# ఫేక్ ఐడీలతో... పెరుగుతున్న కేసులు..

**ఎంఎన్ న్యూస్, ఇంటర్‌నెట్ డెస్క్ :**
పరువు తీసేలా ప్రచారాలు.. వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ మెసేజ్‌లు.. ఇప్పుడు విశాఖలో కొంతమంది మహిళలకు ఈ సమస్య తలనొప్పి తెచ్చిపెడుతోం ది. గత కొంతకాలంగా తరచూ ఇటువంటి వేధింపులతో తలలు పట్టుకుంటున్నారు మహిళ లు, యువతులు. సోషల్ మీడియా వేదికగానే సాగుతున్న ఈ టార్చర్ భరించలేక పోలీసులను ఆశ్రయిస్తున్నారు. అసలు దీని వెనుక ఉన్నది ఎవరన్న దానిపై సైబర్ క్రైమ్ పోలీసులు దృష్టి సారించారు. డిజిటల్ యుగంవైపు ప్రపంచ పరుగులు పెడుతోంది. మొబైల్ ఫోన్‌కు ఇంటర్నెట్ కనెక్ట్ ఉంటే చాలు, అరచేతిలో ప్రపంచమంతా ఇమిడిపోతూ ఉంటుంది. ఏ ప్రాంతం నుంచి ఎక్కడికైనా సమాచారం పంపాలన్నా.. ప్రపంచంలోనే ఎక్కడి సమాచారా న్ని అయినా తెలుసుకో వాలనుకున్నా డిజిటల్ యుగంలో సోషల్ మీడియా అత్యంత ప్రభావంతంగా సేవలంది స్తోంది. ఇది నాణానికి ఒకవైపు మాత్రమే. మరోవైపు చూస్తే అంతా సోషల్ మీడియా వేదికగానే నేరాలు ఊపందుకున్నాయి. సోషల్ మీడియాను నేరగాళ్లు తమకు అస్త్రంగా మలుచుకుంటు న్నారు. సైబర్ నేరాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. విశాఖపట్నంలో నమోదవుతు న్న కేసులు అందరినీ భయపడు తున్నాయి. ప్రధానంగా మహిళలు, యువతులే టార్గెట్‌గా చేసుకుని తప్పుడు ప్రచారాలు అసభ్యకరమైన మెసేజ్‌లు హడలెత్తిస్తు న్నాయి. ఏ సమయంలో ఎవరివంతు వస్తుందేమోనని మహిళలు, యువతులు భయపడిపోతున్నారు. ప్రధానంగా వర్కింగ్ ఉమెన్లు, కార్యాలయాలు, కంపెనీల్లో పనిచేసే మహిళలు, విద్యార్థులు ఇటువంటి నేరలకు బాధితులుగా మారుతుండ డం ఇప్పుడు ఆందోళన కలిగిస్తుంది. ఓ యువతి విశాఖ హెచ్‌పీసీఎల్‌లో మంచి పొజిషన్‌లో పనిచేస్తోం ది. ఫేక్ ఈమెయిల్‌తో యువతికి వేధింపులు మొదలయ్యాయి. ఉద్యోగిని పట్ల అసభ్యంగా మెసేజ్‌లు, తప్పుడు ప్రచారం ఊపందుకుంది. చెక్ చేస్తే శత్రువులు ఎవరూ లేరు ఆమెకు. మరి ఎవరు ఇలా చేస్తున్నారు..? ఎంత గింజుకున్నా అంతు పట్టలేదు. మరోవైపు కెమికల్ కంపెనీలో ఇటువంటి ఘటనే జరిగింది. ఉద్యోగిని పరువు మర్యాదలు పోయేలా మెసేజ్‌లతో ప్రచారం సాగుతోంది. దీంతో ఆ ఉద్యోగిని డిప్రెషన్‌లోకి వెళ్లిపోయింది. ఇక మరో మహిళకు ఇన్‌స్టాగ్రామ్ లో వేధింపులు మొదలయ్యాయి. ఫ్రెండ్ రిక్వెస్ట్ చెక్ చేసిన పాపానికి.. ఆమెకు టార్చర్. ఇక ఓ యువతికి పెళ్లి కుదిరింది. ఆమె చాలా సౌమ్యురాలు. కానీ ఆమె పట్ల అసభ్య ప్రచారం మొదలుపెట్టారు సైబర్ కేటుగాళ్ళు. ఓ యువతి ప్రైవేటు కంపెనీలో మంచి పొజిషన్‌లో పనిచేస్తోంది. ఆ యువతకి సోషల్ మీడియాలో వేధింపులు మొదల య్యాయి. అసభ్య ప్రచారాలు టార్చర్. ఆమెకు శత్రువులు ఎవరూ లేరు. ఎంత గించుకున్న అవతలి వాళ్ళు ఎవరో అంత పట్టలేదు. దీంతో ఆ యువత డిప్రెషన్ లోకి వెళ్లిపోయింది. ఇక మరో యువతికి కూడా ఇటువంటి హరాస్‌మెంట్. కాబోయే భర్తకు షాకింగ్ మెసేజ్‌లు పెడుతూ ఆమె పరువు తీసేలా ప్రచారం. ఇవి కేవలం ఉదాహరణలు మాత్రమే.. ఇంకా ఇటువంటి ఘటనలకు నిత్యం మహిళలు గురవుతూనే ఉన్నారు. అయితే ఈ అన్ని కేసుల్లోనూ.. అవతలి వ్యక్తి ఎవరో వీళ్ళకు తెలియదు. పోనీ తెలుసుకుందామన్నా సరే అంటూ పట్టదు. ఎందుకంటే వాళ్లంతా సోషల్ మీడియాలో ఫేక్ ఐడీలు క్రియేట్ చేసి, ఈ మెయిల్స్ ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్‌ల ద్వారా ఈ హరాస్‌మెంట్ చేస్తున్నారు. రోజురోజుకీ పెరుగుతున్న వేధింపులతో బాధితులంతా సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ కు క్యూ కడుతున్నారు. రోజుకి ఇద్దరూ ముగ్గురు తమ బాధను చెప్పుకునేందుకు సైబర్ క్రైమ్ పోలీసుల వద్దకు పరుగులు తీస్తున్నారు. కేసులు నమోదు చేస్తున్న పోలీసులు.. హెచ్‌పీసీఎల్ ఉద్యోగినికి అసభ్య మెసేజ్‌లతో వేధిస్తున్న తప్పుడు ప్రచారం చేస్తున్నందుకు.. కడప జిల్లాకు చెందిన మల్లికార్జున నాయక్ అనే యువకుడిని గతేడాది అరెస్టు చేశారు. ఇన్‌స్టాగ్రామ్‌లో.. వేధింపులకు గురి చేస్తున్న కేసులో కాకినాడకు చెందిన దుర్గాప్రసాద్ అనే యువకుడని పట్టుకున్నారు. మరికొన్ని కేసులను చేధించి నిందితులను కటకటాల వెనక పెట్టారు. తాజాగా ప్రైవేట్ కంపెనీలో



యువతీకి హరాస్‌మెంట్ కేసులో.. అదే కంపెనీలో మాజీ ఉద్యోగి డబ్బిరు సాయికుమార్‌ను తాజాగా అరెస్టు చేశారు పోలీసులు. అయితే ఈ అన్ని కేసులోనూ ఇన్వెస్టిగేషన్ చేసిన పోలీసులకు షాకింగ్ నిజాలు తెలుసుకుంటున్నారు. పోలీసులే కాదు, ఎందుకు ఎవరో తెలిసి బాధితులు కూడా షాక్‌కు గురవుతున్నారు. ఎందుకంటే బాధితులకు నిందితులు ఇంతకుముందే పరిచయస్థులుగా ఉండడం విశేషం. నిందితుల్లో చాలామంది ఉన్నత చదువులు చదువుతున్న వారే. తమకున్న పరిజ్ఞానంతో ఫేక్ ఈమెయిల్ ఐడీలు ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ ఐడీలు క్రియేట్ చేసి హరాస్‌మెంట్ చేస్తున్నారు. అనుకున్న యువతి తమకు దక్కలేదనో.. కంపెనీలో జెలసితోనో%ొ% వేధింపులకు గురి చేస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. ఇటీవల హెచ్‌పీసీఎల్ ఉద్యోగినికి వేధించిన మల్లికార్జున నాయక్.. గౌహతి ఐఐటీలో చదుకోవడం విశేషం. అయితే కొన్ని సందర్భాల్లో కుటుంబసభ్యులు కూడా నిందితులు గా ఉంటున్నారు. ఓ కేసులో తన మరిదిపై ఈ దారుణానికి పాల్పడింది వదిన. తాను ఇష్టపడని వ్యక్తిని పెళ్లి చేసుకోబోతుడంతో స్వయానా వదిన ఆ యువతిపై తప్పుడు ప్రచారం ప్రారంభించింది. ఇక మరో కేసులో సాయికుమార్ అనే నిందితుడు కంప్యూటర్స్‌లో గ్రాడ్యుయేట్ సిస్టమ్స్‌పై మంచి పట్టు. ప్రాక్సితో విపిఎన్ క్రియేట్ చేసి అత్యంత చాకచక్యంగా హరాస్‌మెంట్ చేస్తున్నాడు. అయితే సోషల్ మీడియా వినియోగించే యువతులు మహిళలు కూడా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని చూపిస్తున్నారు నిపుణులు. ఈ మధ్యకాలంలో నమోదు అవుతున్న ఉమెన్ వేధింపుల కేసుల్లో.. చాలావరకు తెలిసిన వాళ్లు, ఇదివరకు పరిచ యస్తులే విలన్లుగా తేలుతుండడం ఆందోళన కలిగించే విషయం. ఇటువంటి తప్పుడు ప్రచారాలతో చాలామంది బాధితులు ఆత్మహత్య చేసుకునే అంతస్థాయికి కూడా వెళ్లిన సందర్భాలు ఉన్నాయి. ఇటువంటి సందర్భాల్లో బాధితులు సకాలంలో తమను ఆశ్రయించి ఫేక్ గాళ్ళ భరతం పట్టేందుకు సహకారం అందించాలని కోరుతున్నారు సైబర్ క్రైమ్ పోలీసులు. అందుకోసం ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు.




## నామినేషన్ల ప్రక్రియపై ఈసీ కీలక ఆదేశాలు

**ఎంఎన్ న్యూస్, అమరావతి :**
ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికలకు గడువు ముంచుకొస్తుంది. ఈనెల 18 నుంచి నామినేషన్ల ఘట్టం ప్రారంభం కానుంది. గురువారం నోటిఫికేషన్ జారీతో అసలైన ఎన్నికల ప్రక్రియ ప్రారంభమవుతుం దన్నారు సీఈవో ముఖేష్ కుమార్ మీనా. అన్ని జిల్లాల అధికారులు క్రమం తప్పకుండా నివేదికలు పంపించాలని ఆదేశించారు. అక్రమ రవాణా నియంత్రణలో ఇప్పటికి కొన్ని జిల్లాలు వెనుకబడి ఉండటంపై సీఈవో అసంతృప్తి వ్యక్తం చేశారు. మే 4లోపు ఎపిక్ కార్డులు పంపిణీని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సార్వత్రిక ఎన్నికల్లో కీలక ఘట్టం మరికొన్ని గంటల్లో ప్రారంభం కాబోతుంది. గురువారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదలతో నామినేషన్ల పర్వం ప్రారంభం కానుంది. దీంతో అన్ని జిల్లాల ఎన్నికల అధికారులకు కీలకమైన ఆదేశాలు జారీ చేశారు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా. సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల వారీగా ఎన్నికల కోడ్ అమలు తీరు, ఇతర అంశాలపై సమీక్షించారు. గురువారం నోటిఫికేషన్ జారీతో ప్రారంభమయ్యే అసలైన ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు అన్ని జిల్లాల అధికారులు సిద్ధం కావాలని మీనా ఆదేశించారు. ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా నిర్వహించడంతో పాటు ప్రతి రోజూ క్రమం తప్పకుండా నివేదికలను పంపేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ విషయంలో పలు జిల్లా అధికారులపై అసంతృప్తి.. ఈ నెల 18న ఎన్నికల నోటిఫికేషన్ జారీ అవుతుంది. అప్పటి నుండి నివేదికలను ప్రతి రోజూ ఈసీకి పంపాల్సి ఉంటుందని, ఈ నివేదికలు పంపే విషయంలో ఏమాత్రం అలసత్వం వహించకుండా క్రమం తప్పకుండా పంపాలన్నారు. ఓటర్ల గుర్తింపు కార్డుల పంపిణీపై ప్రత్యేక దృష్టి సారించాలని కార్యాలయాల్లోగాని, పోస్టాఫీసుల్లో గాని ఎపిక్ కార్డులు ఏమాత్రం పెండింగ్ లేకుండా చూడాలన్నారు. ఎపిక్ కార్డుల పంపిణీపై మే 4న ఈసీఐ వీడియోకాన్ఫరెన్సు నిర్వహిస్తున్నదని.. ఈ లోగానే పెండింగ్‌లో ఉన్న కార్డుల పంపిణీని పూర్తిచేయాలని ఆదేశించారు. సి-విజిల్ యాప్ ఫిర్యాదులను సంతృప్తికర స్థాయిలో అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు పరిష్కరిస్తున్నారని అభినందించారు. ఆస్తుల అక్రమ రవాణాను నియంత్రించడం, స్వాధీనం చేసుకోవడంలో కూడా మంచి ప్రగతిని కనబరుస్తున్నారని అభినందించారు. అయితే కోనసీమ, పల్నాడు, ప్రకాశం, శ్రీ సత్యసాయి, పశ్చిమ గోదావరి జిల్లాలు ఈ విషయంలో చాలా వెనుకబడి ఉన్నాయన్నారు. ఆయా జిల్లాలు కూడా ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఇదే సమయంలో సామాన్య ప్రజలను ఎటువంటి ఇబ్బందులకు గురిచేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కౌంటింగ్ సెంటర్లకు పరిశీలకులను నియమించే విషయంలో ఈసీ మార్గదర్శకాలను పాటించాలని, అదనంగా కావల్సిన పరిశీలకులు, ఏఆర్ఓల ప్రతిపాదలను సాధ్యమైనంత త్వరగా తమకు పంపాలని ఆదేశించారు. పోలింగ్ పక్రియ, కేంద్రాలు వెబ్ కాస్టింగ్ ద్వారా గరిష్ట స్థాయిలో కవర్‌అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## కేయూ విద్యార్థి నాయకుల ఆందోళన




**ఎంఎన్ న్యూస్, కేయూ క్యాంపస్ :**
హన్మకొండలోని కాకతీయ యూనివర్సిటీలోని గర్ల్స్ హాస్టల్‌లో సమస్యలు పరిష్కరించాలని అంబేద్కర్ స్టూడెంట్ ఫెడరేషన్ (ఏబీఎస్ఎఫ్) విద్యార్థి నాయకులు బుధవారం ఆందోళన చేపట్టారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని, అలాగే అన్ని వసతులు కల్పించాలని కోరారు. విషయం తెలుసుకున్న యూనివర్సిటీ డైరెక్టర్లు, అధికారులు ఆందోళన చేస్తున్న విద్యార్థుల వద్దకు వచ్చి వారితో మాట్లాడారు. సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## నామినేషన్ల ప్రక్రియ జాగ్రత్తగా నిర్వహించాలి

**ఎంఎన్ న్యూస్, వరంగల్ :**
నామినేషన్ల స్వీకరణలో సిబ్బంది జాగ్రత్తగా విధులు నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా నామినేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలని 15 -వరంగల్ ఎస్సి పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో సమావేశ మందిరంలో నిర్వహించిన మాక్ (ట్రయల్) నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్లు దాఖలు చేసే అభ్యర్థులు సమర్పించే బ్యాంకు ఖాతా, ఫొటోగ్రాఫ్, ప్రతిపాదకులు తదితర అంశాలకు సంబంధించి సూచనలు చేశారు. నామినేషన్లపై సిబ్బందికి సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ చెప్పారు. ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను పరిశీలించి, ప్రతిరోజూ ఎన్నికల సంఘానికి పంపే నివేదికలను నిశితంగా పరిశీలించి పంపాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ శ్రీనివాస్, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, తహసీల్దార్లు ఇక్బాల్, విజయ్ సాగర్, డిటి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



విజయనగర్ కాలనీలో..

## అంబరాన్ని అంటిన సంబరాలు

మొదటి పేజీ తరువాయి..

ఉత్సవ విగ్రహాలైన శ్రీసీతారామ చంద్రస్వామి సమేత సీతాదేవి, లక్ష్మణ, ఆంజనేయస్వాములను అందంగా అలంకరించడం జరిగింది. వివాహ అనంతరం కాలనీలోని మహిళలు భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం స్వామివారి ప్రత్యేక రథంపై కూర్చోబెట్టి ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి సంవత్సరం ప్రాచీన కాలం నుంచి నిర్వహించే పండుగలన్నీ కూడా కాలనీలో క్రమం తప్పకుండా నిర్వహిస్తామని కాలనీ అధ్యక్షుడు అర్జున్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం కళ్యాణ కార్యక్రమానికి విక్షేంచి అన్నివిధా లా సహకరించిన కాలనీపెద్దలకు, భక్తులకు ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు డి.నర్సయ్య, ప్రధాన కార్యదర్శి బి.శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షుడు బి.శివకుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సిహెచ్.కుమారస్వామి, జాయింట్ సెక్రటరీ ఎన్.కుమారస్వామి, ట్రెజరర్ బి.రాజేశ్వర్‌రావు, ఈసీ మెంబర్లు బి.రాము, బి.రవిప్రసాద్, జి.సాంబశివారెడ్డి, డి.సురేందర్, వి.జగన్‌రెడ్డి, టి.సదానందం, బి.అనిత, ఎం.మంజుల తదితరులు పాల్గొన్నారు.











# వర్ధన్నపేటలో చెల్లని ఆరూరి.. వరంగల్‌లో చెల్లుతుందా















మొదటి పేజీ తరువాయి..

**ప్రశ్న :**
వరంగల్ లోక్ సభ అభ్యర్థిగా మీ గెలుపు పై మీ రాజకీయ వ్యూహాలు, అంచనాలు ఏమిటి?

**జ :**
వరంగల్ లోక్ సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తన గెలుపు తన అభ్యర్థిత్వాన్ని ప్రకటించినప్పుడే ఖరారు అయింది.

**ప్రశ్న :**
లోక్ సభ ఎన్నికల్లో మీ గెలుపుకు కలిసొచ్చే అంశాలు ఏమిటి?

**జ :**
2024 లోక్‌సభ ఎన్నికల్లో దేశంలో కాంగ్రెస్‌తో పాటు, ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని అన్ని సర్వేలు వెల్లడిస్తున్నాయి. ప్రధాని నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా ఇండియా కూటమికి అనుకూలంగా సర్వేలు తమ అభిప్రాయాలను వెల్లడిస్తున్నాయి. ఉత్తరాది రాష్ట్రాల్లో కూడా బిజెపికి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి. కాబట్టి కాంగ్రెస్ పార్టీ ఐదు న్యాయ అంశాలు, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టి అమలు చేస్తున్న 6 గ్యారంటీలు, దేశవ్యాప్తంగా మోడీ పాలనపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత తన గెలుపునకు కలిసొచ్చే అంశాలుగా కనిపిస్తున్నాయి.

**ప్రశ్న :**
బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్‌తో మీకు ఎలాంటి పోటీ ఉంటుంది?

**జ :**
బిఆర్ఎస్‌లో గెలిచి గత పది సంవత్సరాలుగా తన రాజకీయ ప్రయోజనాల కోసం భూ కబ్జాలు, సెటిల్మెంట్లు, దందాలతో వర్ధన్నపేట ప్రజలు గత శాసనసభ ఎన్నికల్లో ఆయనను తిరస్కరించి ఓడించి, ఐదు నెలల క్రితం కావస్తుంది. ఆయనపై కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్.నాగరాజును ఎమ్మెల్యేగా గెలిపించారు. ఇప్పుడు బిజెపి అభ్యర్థిగా ప్రజల్లోకి ఏ ముఖం పెట్టుకొని వెళ్లి తనకు ఓట్లు వేయాలని ఆరూరి రమేష్ అడుగుతారు. వాస్తవానికి ఆయన చేసిన అభివృద్ధి ఆయన గెలుపునకు ఏమైనా ఉంటే శాసన సభ ఎన్నికల్లో ఆయన గెలుపునకు దోహదపడాల్సి ఉండే కానీ, ఆయనను చిత్తుచిత్తుగా వర్ధన్నపేట ప్రజలు ఓడించారు. గతంలో వర్ధన్నపేటలో చెల్లని రూపాయి అయిన అరూరి రమేష్ ఈసారి వరంగల్ లోక్ సభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా ఎలా ప్రజల్లో తన గెలుపు కోసం ప్రచారం చేస్తారు. ప్రజలు ఏవిధంగా ఆయన అవినీతి, భూ కబ్జాలను అర్థం చేసుకుంటారు. విజ్ఞులైన ప్రజలు ఓటర్లు ఆలోచించాల్సిన విషయం ఉన్నది. వాస్తవానికి తన కాంట్రాక్టులు కాపాడుకోవడానికి తన రాజకీయ లబ్ధి కోసమే ఆరూరి రమేష్ బీజేపీలోకి వెళ్లారు. ప్రధాని మోదీ వరంగల్ జిల్లాకు చేసిన అభివృద్ధిని గాని ఈ రాష్ట్రానికి చేసిన అభివృద్ధిని గాని చెప్పుకోలేని స్థితిలో ఆయన ఉన్నారు. ఆయన బాధితులు అంతా ఆయన ఎలా ఓడగొట్టాలని, ఒడగొట్టి ఎట్లా మళ్లీ ఇంటికి పంపాలని చూస్తున్నారు.

**ప్రశ్న :**
బిజెపి, టిఆర్ఎస్ ,కాంగ్రెస్ అభ్యర్థులంతా వేరువేరు రాజకీయ పార్టీల్లో ఇప్పుడు పోటీలో ఉన్న మీరంతా, బిఆర్ఎస్ నుంచి ఆయా వచ్చి ఆయా పార్టీలో ఎన్నికల ముందు చేరిన వారే కదా .ఈ అంశం మీకు ,మీ గెలుపుకు ఎలాంటి ప్రభావాన్ని చూపుతుంది?

**జ :**
గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్‌లో వర్ధన్నపేట ఎమ్మెల్యేగా కొనసాగిన అరూరి రమేష్, ఆ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా కూడా కొనసాగారు. కానీ ఆ పది సంవత్సరాలు ఆయన భూ కబ్జాలు, సెటిల్మెంట్లు, కాంట్రాక్టర్లు పేరిట తన సొంత ఆస్తులను కోట్ల రూపాయల మేరకు పెంచుకోగలిగారు. నిజంగా వర్ధన్నపేట నియోజకవర్గంలో గత పది సంవత్సరాలుగా అభివృద్ధి చేసి ఉంటే ప్రజలు ఆయనను శాసనసభ ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి గెలిపించేవారు. అంటే ప్రజల తిరస్కృతి ఆయనకు అర్థమైంది. మళ్లీ ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని ఓటు అడుగుతారో గెలుస్తానని ధీమా వ్యక్తం చేస్తారో తెలియదు. బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఆయన రాజకీయ ఎదుగుదలకు ఎంతో చేసినప్పటికీ ఆయన ప్రజా నాయకుడిగా కాకుండా కాంట్రాక్టుగా మాత్రమే కాంట్రాక్టర్ గా మాత్రమే గత పది సంవత్సరాలు ఆ నియోజకవర్గంలో ప్రజాప్రతినిధిగా కొనసాగారు మళ్ళీ ఇప్పుడు బిజెపిలో చేరి కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తే మళ్లీ కాంట్రాక్టర్లు, కబ్జాలు, సెటిల్మెంట్లు చేసుకోవాలని చూస్తు న్నారు. ఆయనకు ఒక రాజకీయ లక్ష్యం , ప్రజా సేవ చేయాలని దృక్పథం లేదు. ఇక బిఆర్ఎస్ అభ్యర్థిగా ఇటీవల ప్రకటించిన హనుమకొండ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారుపల్లి సుధీర్ కుమార్ నాకు ఎలాంటి పోటీ కాదు. ఎందుకంటే ఆయన ప్రజా ఆకర్షణ కలిగిన నాయకుడు ఏం కాదు అలా అని బిఆర్ఎస్ ఏం జాతీయ పార్టీ కాదు. కాబట్టి ఆయన నాకు పోటీ కూడా కాదు మరో విషయం ఏమిటంటే టిఆర్ఎస్ పార్టీ ఇప్పుడు చుక్కాని లేని నావ లాంటిది. ఆ పార్టీ అధినేతకే దిక్కులేదు. ఇక్కడ అభ్యర్థి పరిస్థితి మరి అంతా అధ్వానం

**ప్రశ్న :**
మీరు ఎప్పుడు నామినేషన్ వేస్తున్నారు.

**జ :**
ఈనెల 24వ తేదీన వరంగల్ లోక్ సభ స్థానానికి తాను నామినేషన్ దాఖలు చేయనున్నాను .ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నామినేషన్ ప్రక్రియ కార్యక్రమంలో పాల్గొంటారు ఆ తర్వాత స్థానికంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు అయితే సభాస్థలి ఎక్కడ అనేది ఇంకా నిర్ణయించాల్సి ఉంది.

**ప్రశ్న :**
ఇప్పుడు మీ మతాంతర వివాహం రాజకీయ అంశంగా, మీ ప్రత్యర్థులకు ప్రచారం అస్త్రంగా మారింది దీనిపై మీ స్పందన ఏమిటి?

**జ :**
వాస్తవానికి నా మతాంతర వివాహం చట్టబద్ధంగా జరిగింది. అది ఇప్పుడు కొందరు వ్యక్తులు తమ రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటున్నారు. చట్టాలు, రాజ్యాంగం పట్ల అవగాహన లేని వాళ్ళు తమ గతంలో చేసిన అభివృద్ధిని చూపి ఓట్లు అడగలేని వాళ్ళు ,తమ ఓటమి ఒప్పుకోలేని వాళ్ళు తన గెలుపును జీర్ణించుకోలేని వాళ్ళు తన మతాంతర వివాహాన్ని, రాజకీయ ప్రచారం చేసుకోవడానికి ఉపయోగించు కుంటున్నారు.

**ప్రశ్న :**
బిజెపి, టిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులంతా వేర్వేరు రాజకీయ పార్టీల్లో ఇప్పుడు పోటీలో ఉన్న మీరంతా, బిఆర్ఎస్ నుంచి ఆయా వచ్చి ఆయా పార్టీలో ఎన్నికల ముందు చేరిన వారే కదా. ఈ అంశం మీకు, మీ గెలుపుకు ఎలాంటి ప్రభావాన్ని చూపుతుంది?

**జ :**
గత పది సంవత్సరాలుగా బి.ఆర్.ఎస్‌లో వర్ధన్నపేట ఎమ్మెల్యేగా కొనసాగిన అరూరి రమేష్, ఆ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా కూడా కొనసాగారు. కానీ ఆ పది సంవత్సరాలు ఆయన భూ కబ్జాలు ,సెటిల్మెంట్లు ,కాంట్రాక్టర్లు పేరిట తన సొంత ఆస్తులను కోట్ల రూపాయల మేరకు పెంచుకోగలిగారు. నిజంగా వర్ధన్నపేట నియోజకవర్గంలో గత పది సంవత్సరాలుగా అభివృద్ధి చేసి ఉంటే ప్రజలు ఆయనను శాసనసభ ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి గెలిపించేవారు. అంటే ప్రజల తిరస్కృతి ఆయనకు అర్థమైంది.

మళ్లీ ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని ఓటు అడుగుతారో గెలుస్తానని ధీమా వ్యక్తం చేస్తారో తెలియదు. బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఆయన రాజకీయ ఎదుగుదలకు ఎంతో చేసినప్పటికీ ఆయన ప్రజా నాయకుడిగా కాకుండా కాంట్రాక్టుగా మాత్రమే కాంట్రాక్టర్‌గా మాత్రమే గత పది సంవత్సరాలు ఆ నియోజకవర్గంలో ప్రజాప్రతినిధిగా కొనసాగారు.

**ప్రశ్న :**
మీరు ఎప్పుడు నామినేషన్ వేస్తున్నారు.

**జ :**
ఈనెల 24వ తేదీన వరంగల్ లోక్ సభ స్థానానికి తాను నామినేషన్ దాఖలు చేయనున్నాను. ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నామినేషన్ ప్రక్రియ కార్యక్రమంలో పాల్గొంటారు ఆ తర్వాత స్థానికంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు అయితే సభాస్థలి ఎక్కడ అనేది ఇంకా నిర్ణయించాల్సి ఉంది.

**ప్రశ్న :**
ఇప్పుడు మీ మతాంతర వివాహం రాజకీయ అంశంగా, మీ ప్రత్యర్థులకు ప్రచారం అస్త్రంగా మారింది దీనిపై మీ స్పందన ఏమిటి?

**జ :**
వాస్తవానికి నా మతాంతర వివాహం చట్టబద్ధంగా జరిగింది. అది ఇప్పుడు కొందరు వ్యక్తులు తమ రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటున్నారు. చట్టాలు, రాజ్యాంగంపట్ల అవగాహన లేని వాళ్ళు తమ గతంలో చేసిన అభివృద్ధిని చూపి ఓట్లు అడగలేని వాళ్ళు, తమ ఓటమి ఒప్పుకోలేని వాళ్ళు తన గెలుపును జీర్ణించుకోలేని వాళ్ళు తన మతాంతర వివాహాన్ని, రాజకీయ ప్రచారం చేసుకోవడానికి ఉపయోగించుకుంటున్నారు.

OWNED, PRINTED, PUBLISHED by **A.Kavitha**, on behalf of Shivanna Publications printers Graphics Address : 2-12-293/14, Vijayagar Colony, Vidyaranyapuri. Post, Dist : HANAMKONDA, T.G INDIA-506009
E-mail : Shivashankerarram@gmail.com Cell : 9949522119, 9390202251, **EDITOR** Arram Shiva Shankar, Responsible for News selection under PRB ACT. RNI. Regd No: TEL TEL 2023 /12289